# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## కల్పవృక్షవాహనంపై కపిలేశ్వరుడు

తిరుపతి, మార్చి 7(ప్రభాతవార్త:



కపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్స వాల్లో గురువారం రాత్రి కపిలేశ్వ రుడు కల్పవృక్షవాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. వాహనసేవల ముందు భక్తజన బృందాల కోలా టలు, చెక్కభజనలు వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. ఉదయం భోగితేరులో విహరించారు. ఈ వాహనసేవల్లో ఆలయ డిప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఎఈఓ సుబ్బరాజు, ఆలయ సూపరింటెండెంట్ భూపతి, ఆలయ అర్చకులు ,ఆలయ ఇన్‌స్పెక్టర్‌లు రవికుమార్, బాలకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## బంగారు శేషవాహనంపై దేవదేవుడు
## యాళీ వాహనంపై జ్ఞానమ్మ



శేష యాళీవాహనాలపై స్వామి అమ్మవార్లు




విద్యుత్‌కాంతుల్లో శ్రీకాళహస్తీశ్వరాలయం, భక్తకన్నప్ప కొండపై వెలసిన పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలకు వెలుగులు, కంచుగడప వద్ద విద్యుత్‌శోభ

శ్రీకాళహస్తి, మార్చి 7 ప్రభాతవార్త
మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా గురువారం రాత్రి దేవదేవుడు, ముల్లోకాలను ఏలే ముక్కంటీశుడు తన దివ్యతేజస్సు ను బంగారు శేషవాహనంపై నుంచి దర్శనమిచ్చాడు. అలాగే ముక్కంటీశుని కోసం తపస్సు చేసి జ్ఞానం పొందిన పార్వతీ దేవి జ్ఞాన ప్రసూనాంబగా వెలసారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు భక్తులకు యాళీ వాహనంపై దర్శనమిచ్చారు. దేవదేవుని ఎంతోచక్కగాముస్తాబు చేసి ఆలయం నుంచి శివయ్యగోపురం గుండా పట్టణానికి తీసుకొచ్చారు. వాహనాల మండపం వద్ద వెండి శేష వాహనంలో భోళాశంకరుని ప్రతిష్టించగా దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని యాళీ వాహనంపై ప్రతిష్టించారు. ఉభయదారుడు ఆనందరాజ్‌గుప్తా ముందు వెళుతుండగా ఉత్స వాల ఇన్‌చార్జి లోకేష్‌బాబు, హరియాదవ్ పర్యవేక్షణలో ఉత్స వం సాగింది. ఉత్స వంలో నాల్గవరోజు పట్టణంలో స్వామి అమ్మవార్లను శేషవాహనంపై దర్శించుకొనుటకు తండోపతండాలుగా వచ్చారు. దాంతో పట్టణంలో ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. ఉత్స వంలో కీలుగుర్రాలు, నెమలి నాట్యాలు, గెరిగే నృత్యాలు, బ్యాండు మేళాలు, లంబాడీల నృత్యాలు, బుట్టబొమ్మల నాట్యాలతో కనువిందు చేసాయి. కొత్తగా ఏనుగు బొమ్మలు ప్రత్యేక ఆకర్షణీయంగా మారింది. పెంటయ్యబాండుమేళాలు, బెంగుళూరు మేళాలు, ప్రకాశం జిల్లా నుంచి రప్పించిన విచిత్ర వేష ధారణలు, కేరళ పంచవాయిద్యాలతో పట్టణం దద్దరిల్లింది. ఉత్స వం రాత్రి పది గంటలకుప్రారంభమైంది. తేరువీధి దాటేందుకు కనీసం గంట పట్టింది, దేవస్థానం సమాచార కేంద్రం వద్ద పానగల్, బిపి అగ్రహారానికి చెందిన భక్తులు వేలాది మంది రాగా పెండ్లి మండపం వద్దకు బహదూరుపేట, సాలిపేట, కొత్తపేట, ముత్యాలమ్మగుడి వీధికి చెందిన మహిళా భక్తులు విశేష సంఖ్యలో నిరీక్షించారు. ఉత్స వంలో సమయపాలనను పాటించటం వల్ల ఈ ఏడాది ప్రతిరోజూ భక్తులు తమ ఇష్ట దైవం కైలాసనాధుని వాహన సేవను తిలకించగల్గుతున్నారు. ఈ ఏడాది కార్యనిర్వహణాధికారి వి.యస్ నాగేశ్వరరావు ఉరేగింపుల్లో సమయపాలనను పాటించటంతో భక్తులు దర్శించుకుంటు న్నారు. ఉత్స వాల్లో రాత్రి వేళ భక్తులు విశేషంగా హాజరై దర్శించుకుంటున్నారు. ఉత్స వంతో పాటు ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శంఖం పూరిస్తూ ఉత్స వాలను ముందుకు సాగించారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్




డాక్టరేట్ పట్టా అందుకుంటున్న పట్టభద్రులచే గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయిస్తున్న దృశ్యం

తిరుపతి మహిళావర్సిటి, మార్చి 7, ప్రభాతవార్త
మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రాణించాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మంచి ఉత్తమ విద్యావంతులైన మహిళలను సమాజానికి అందిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్స వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, వర్సిటీ ఛాన్స లర్ హోదాలో ఎస్. అబ్దుల్ నజీర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన స్నాతకోత్స వంలో గవర్నర్ మాట్లాడుతూ నేటి ముఖ్య అతిధి వక్త రిటైర్డ్ శాస్త్రవేత్త మంగళమణి, ప్రముఖ నేపథ్య గాయని పద్మభూషణ్ పి. సుశీల, కాన్వొకేషన్‌లో గౌరవ పురస్కార గ్రహీత ప్రొఫెసర్ డి. భారతి, వైస్ చాన్స లర్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, అకడమిక్ కౌన్సి ల్ సభ్యులు, రిజిస్ట్రార్ ప్రొ. రజని, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధికారులు, ప్రియమైన విద్యార్థులు, గర్వించదగ్గ తల్లిదండ్రులు, మహిళలు అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి ఒకే ఒక్క మహిళా విశ్వవిద్యాలయం అని, న్యాక్ ఏప్లస్ గ్రేడ్ పొందిందని, పలు జాతీయ అంతర్జాతీయ విశ్వ విద్యాలయాలతో ఒప్పందంతో రీసెర్చ్, ఉద్యోగావకాశాలు కొరకు పలుచర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలో రాష్ట్రీయ ఉచ్చత అభియాన్ పథకం కింద రూ. 100 కోట్లు మంజూరు కావడం జరిగిందని మన భారత ప్రధానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. పాపులర్ ఫిమేల్ ప్లే బ్యాక్ సింగర్ సుశీల పద్మభూషణ గ్రహీత శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నుండి గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ ఆఫ్ లెటర్స్ డిగ్రీ పట్టాను, జ్ఞాపికలను అందజేసారు. అందరు పట్టభద్రులచే గవర్నర్ ప్రమాణం చేయించారు. 34 మంది డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ఇన్ సైన్సెస్‌లో అర్హత సాధించిన వారికి, సోషల్ సైన్సెస్, హ్యూమనిటీస్, మేనేజ్మెంట్‌లో పిహెచ్‌డి పొందిన 29 మందికి పట్టాలు గవర్నర్ చేతుల మీదుగా అందజేసారు. స్కూల్ ఆఫ్ సైన్సెస్, ఇంజనీరింగ్, టెక్నాలజీ నందు విశేష ప్రతిభ కనబరచిన విద్యార్థినులకు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ పొందిన 36 మంది, బుక్ ప్రైజస్ 5, క్యాష్ ప్రైజ్ 1, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్, హ్యూమనిటీస్, మేనేజ్మెంట్ నందు ప్రతిభకనబరిచిన విద్యార్థినులకు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ పొందిన 21 మంది, బుక్ ప్రైజెస్ 7, క్యాష్ ప్రైజ్ 3 అందజేసారు. జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ షా, ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, ఆర్డిఓ నిశాంత్ రెడ్డి, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, విద్యార్థినులు, అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం
### -మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

చిత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త:
గత ఐదేళ్ళుగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అమలు చేశారని రాష్ట్ర అటవీ, భూగర్భ గనులు, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలోని ముత్తిరేవుల, మురకంబట్టు, పెద్దహరిజనవాడల్లో ఎల్‌బిఐ అభయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన మూడు మినరల్ వాటర్ ప్లాంట్లను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించేలా చర్యలు తీసుకొందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రభుత్వం ఎలాంట అవినీతి లేకుండా క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్ళి అర్హులైన వారికి అందజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, ఎంపీ రెడ్డప్ప, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, మున్సి పల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ, చుడా ఛైర్మన్ పురుషోత్తంరెడ్డి, డిప్యూటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డిలు, జడ్పీ వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనంజయరెడ్డి, ఎపిఎస్‌ఆర్టీసీ వైస్ ఛైర్మన్, చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి ఎంసి విజయానందరెడ్డి, ఎల్‌బిఐ రామ్మూర్తిరెడ్డి, లోకేష్‌రెడ్డి, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## వైభవంగా కళ్యాణ వెంకన్న రథోత్సవం

చంద్రగిరి, మార్చి 7 ప్రభాతవార్త:





కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి రథోత్స వం కన్నుల పండువగా సాగింది. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాలను వైభవంగా నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా గురువారం ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారధి స్వామివారిని వేకువజామున మేల్కొలిపి తోమాల సేవ, నిత్యకైంకర్యాలను నిర్వహించారు. తదుపరి ఉదయం 7 గంటలకు స్వామివారి ఉత్స వ మూర్తులను మండపానికి తీసుకువచ్చారు. సర్వాలంకారశోభితుడైన శ్రీనివాసుడు 8వ రోజు ఉదయం 8 గంటల నుండి 9.30 గంటల వరకు ఉభయదేవేరులతో రథాన్ని అధిష్టించి తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. చంద్రగిరి తహశీల్దార్ మారుతి, చిన్నగొట్టిగల్లు తహశీల్దార్ నాగరాజు, ఎర్రావారిపాళ్యం తహశీల్దార్ బాలకిషన్ రథోత్స వంలో పాల్గొని రథాన్ని ముందుకు లాగి మ్రొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాద్, సూపరింటెండెంట్స్ తేనెపల్లి వెంకటస్వామి, నర్రా మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పగలు రెక్కి... రాత్రి చోరీ

### 8 లక్షలు విలువ చేసే 144 గ్రాములు బంగారం స్వాధీనం



తిరుపతి క్రైం, మార్చి 7, ప్రభాతవార్త
పగలు రెక్కి చేసి రాత్రి చోరీ చేసే పాత నేరస్తుడును అలిపిరి పోలీసులు అరెస్టు చేశారు. గురువారం అలిపిరి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడు వివరాలు తిరుపతి డిఎస్పి సురేందర్ రెడ్డి, సిఐ రామచంద్రారెడ్డి వెల్లడించారు. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు జరిగినట్లు ఫిర్యాదులు అందడంతో దొంగలపై నిఘా ఉంచారు. ఎస్ఐ రాజశేఖర్, రామస్వామి తమ సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కరకంబాడి రోడ్డు తిమ్మినాయుడు పాలెం బస్టాండ్ వద్ద తిరుపతి, నవజీవన కాలనీ, జీవకోనకు చెందిన వరదరాజులు మనీ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు ఇంటి దొంగతనంలు సంబంధించిన 144 గ్రాములు బంగారం స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు చోరీ చేసిన సొత్తును చెన్నై తీసుకెళ్లే విక్రయించడానికి వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితుడు 2019 నుంచి 2021 వరకు అలిపిరి పోలీస్ స్టేషన్ తిరుచానూరు పోలీస్ స్టేషన్ యూనివర్శిటీ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో దొంగతనంలో కేసులు పట్టుబడి జీల శిక్ష అనుభవించి బయటికి వచ్చాడు. జైలు నుంచి బయటకు రాగానే మరల దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. నిందితున్ని రిమాండ్‌కి తరలించారు. కేసు చేదించడంలో ప్రతిభ కనబరిచిన సిఐ రామచంద్ర రెడ్డిని ఎస్ఐలు రాజశేఖర్, ఓ రామస్వామి, హెడ్ కానిస్టేబుల్ రవి రెడ్డి, పిసిలు స్వయం ప్రకాష్, చంద్రశేఖర్, వినోద్ గోపీనాథ్ రెడ్డి, షణ్ముఖలను తిరుపతి జిల్లా ఎస్పి కృష్ణకాంత్ పటేల్ అభినందించారు.

## నగరికి మరో మణిమకుటం : మంత్రి రోజా




నగరి, మార్చి 7 ప్రభాతవార్త:
కిడ్నీ ఫెయిల్యూర్ రోగులకు డయాలసిస్ సౌకర్యాన్ని కల్పించేందుకు అవిశ్రాంత కృషి చేసిన మంత్రి రోజా నగరి ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ వార్డును ఏర్పాటు చేయించి గురువారం ప్రారంభించారు. వార్డులో ఏర్పాటుచేసిన 5 డయాలసిస్ యంత్రాలను పరిశీలించి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డయాలసిస్ వార్డు ఏర్పాటుకు తానెంతో కృషి చేశానన్నారు. నగరి నియోజకవర్గంలో తాను అడిగిన ప్రతి అభివృద్ధిని ముఖ్యమంత్రి జగనన్న ఆశీర్వదించి అందించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డయాలసిస్ పేషెంట్లకు డయాలసిస్ సౌకర్యాన్ని కల్పించడానికి 62 డయాలసిస్ సెంటర్లు నెలకొల్పుతున్నారన్నారు. వీటి ద్వారా 515 డయాలసిస్ పరికరాలు అందుబాటులోకి రానుంది. వీటి ద్వారా రాష్ట్రంలోని 10 వేలకుపైగా కిడ్నీ బాధితులకు లబ్ధి చేకూరనుందన్నారు. ఇందులో భాగంగా నగరి ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడంజరిగిందని, రూ.50 లక్షల వ్యయంతో ఐదు డయాలసిస్ మిషన్లను అమర్చి, 500 పేషెంట్లకు డయాలసిస్ వార్డు సేవలు అందించనున్నామన్నారు. ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన ఆర్‌వో వాటర్ ప్లాంటును కూడా ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సి పల్‌ఛైర్మన్ నీలమేఘం, నగరి, నింద్ర ఎంపీపీలు భార్గవి, దీప, ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ ప్రభావతి, ఆస్పత్రి కమిటీ డైరెక్టర్ కృష్ణమూర్తి, డయాలసిస్ వింగ్ ఏపీ ఇన్‌చార్జి దిలీప్‌కుమార్, మున్సి పల్ వైస్‌ఛైర్మన్‌లు బాలన్, వెంకటరత్నం, కౌన్సి లర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



తిరుపతిలో వైఎస్ఆర్ చేయూత చెక్కు పంపిణీ చేస్తున్న జేసి శుభం బన్సల్



చిత్తూరులో వైఎస్ఆర్ చేయూత చెక్కును అందజేస్తున్న జెసి శ్రీనివాసులు

### శివరాత్రి సందర్భంగా యాదమరి చిత్రకారుని కళాస్పందన



కాణిపాకం, మార్చి 7 ప్రభాతవార్త:
మహాశివరాత్రి సందర్భంగా యాదమరిజడ్పీ ఉన్నత పాఠశాల ఆర్ట్ మాస్టర్ కె.దామోదారాచారి తమల పాకుపై అర్ధనారీశ్వర చిత్రాన్ని చిత్రీకరించారు. పూజకు ప్రధానంగా వినియోగించే తమలపాకు ఎంతో శ్రేష్టమైనది. స్వచ్ఛతకు, సౌభాగ్యానికి, సకల ఐశ్వర్యసిద్ధికి ప్రతీక అయిన తమలపాకు లక్ష్మీదేవికి ప్రియమైనదిగా చెబుతారు.



### 20మందికి పద్మావతి అవార్డులు



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం మహతిలో టిటిడి అధికారిణులు, ఉద్యోగినులు వేడుకగా సమావేశం జరుపుకున్నారు. 20మంది మహిళా ఉద్యోగినులకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈఓ ఏవి ధర్మారెడ్డి పద్మావతి అవార్డులు అందజేశారు. ప్రభాతవార్త-తిరుపతి

## ఎన్నికల నిర్వహణలో.....మీడియా పాత్ర కీలకం

తిరుపతిరూరల్, మార్చి 7 ప్రభాతవార్త:
సార్వత్రిక ఎన్నికలలో మీడియా పాత్ర కీలకమని, ఎలాంటి రూమర్స్ కు తావులేకుండా నిష్పక్షపాతం సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కోడ్ ఎప్పుడైన రావచ్చునని, సాధారణ, పార్లమెంట్ ఎన్నికలలో పాత్రికేయులు ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడంలో ముఖ్యపాత్ర పోషించాలన్నారు. ఎన్నికల కమిషన్ ప్రవర్తన నియమావళిని అనుసరించి ఓటర్లకు అవగాహన కల్పించాల్సి న బాధ్యత మీడియాపై ఉందన్నారు. ముఖ్యంగా పెయిడ్



న్యూస్‌కు సంబంధించి ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు, సూచనలు ఉన్నాయని, ఇందుకోసం ఎంసిఎంసి (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ) ఉంటుందని తెలిపారు. ట్రైనింగ్ నోడల్ అధికారి రామ్మోహన్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య, డిపిఆర్ఓ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బంగారుపాళ్యం సిఐగా లక్ష్మయ్య

**బంగారుపాళ్యం, మార్చి 7 (ప్రభాతవార్త):** బంగారుపాళ్యం అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా యు.లక్ష్మయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన అనంతపురం విఆర్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నాగరాజరావు చిత్తూరు విఆర్‌కు బదిలీపై వెళ్ళారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చెరకు తోట దగ్ధం



**పొలసముద్రం, మార్చి 7 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వనదుర్గాపురం పంచాయతీ చలమరాజుఇండ్లు గ్రామంకు చెందిన ఎన్.మోహన్‌రాజు రైతు చెరకు తోట విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లో దగ్ధం అయ్యింది. చెరకు తోటకు కొద్దిగా పైగా విద్యుత్ వైర్లు వుండటతో వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో చెరకు తోటకు నిప్పు అంటుకొంది. చెరకు తోటకు నిప్పు అంటుకోవడం స్థానికులు గుర్తించే సమయానికి చెరకు తోట అత్యధికంగా కాలిపోయింది. రైతు మోహన్‌రాజుకు మొత్తం 5 ఎకరాల చెరుకు తోట పంట వుండగా ప్రస్తుతం ఒక ఎకరా చెరకు తోట కాలిపోయింది. గత ఏడాది కరోనా కాలంతో పండిన పంటకు ధరలు లేక పూర్తిగా నష్టపోయామని, ఈ ఏడాది చెరకు తోటకు నిప్పు అంటుకోవడంతో మరింత నష్టం వాటిల్లిందని తనను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు మోహన్‌రాజు కోరుతున్నాడు.

## అందుబాటులో వుంటా...ఆదరించి గెలిపించండి



**తవణంపల్లె, మార్చి 7 (ప్రభాతవార్త):** రానున్న ఎన్నికల్లో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైకాపా పార్టీని తిరిగి గెలిపించాలని పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని మాధవరం, మల్లకుంట గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈమేరకు మాధవరం, మల్లకుంట, ఎస్టీకాలనీ, దిగువ మాధవరం, ఎం.బోయపల్లె, స్వస్థిక్ నగర్, తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ రానున్న ఎన్నికల్లో ప్రజా సంక్షేమం కోసం వైకాపా ప్రభుత్వం అమలు చేసిన మంచి పనులను గుర్తించి జగన్‌ను తిరిగి సీఎంను చేయాలని కోరారు. మండల వైకాపా కన్వీనర్ సిద్దంపల్లె హరిరెడ్డి,వైకాపా సీనియర్ నాయకులు పైమాఘం సుగుణాకర్‌రెడ్డి గురుకువారిపల్లె ప్రకాష్‌రెడ్డి, గాంధీబాబు, వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, నాయకులు సరకల్లు హరిరెడ్డి, తడకర మధుకుమార్, పరమేశ్వరరెడ్డి, రమణారెడ్డి, రవిరెడ్డి, సతీష్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి,బాబురెడ్డి,స్వరూప్‌రెడ్డిలతోపాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందివాహనంపై ఊరేగిన కాళభైరేశ్వరుడు

**తవణంపల్లె, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** మండల కేంద్రం తవణంపల్లెలో వెలసిన శ్రీకాళభైరేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి నందివాహనసేవను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయంలో బుధవారం నుండి జరుగుతున్న మహాశిరాత్రి ఉత్సవాలల్లో భాగంగా గురువారంనందివాహనసేవను నిర్వహించారు. ఈకార్యక్రమంకు తవణంపల్లెకు చెందిన కీ.శే.పంజాక్షరం శెట్టి కుమారులు, టీడీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఏపీ వినాయక, ఏపీ దొరబాబులు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఈమేరకు ఉభయదారులచే స్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేకపూజలతో ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అలాగే సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించి నందివాహనంపై వుంచి గ్రామపు రవీధులలో ఘనంగా ఊరేగించారు. ఉత్సవ ఉభయదారులు, పరిసర గ్రామస్థులు పాల్గొన్నారు.

## 13న కాణిపాకం హుండీల లెక్కింపు

**కాణిపాకం, మార్చి 7 (ప్రభాతవార్త):** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో ఈనెల 13న హుండీల లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ వెంకటేశు తెలిపారు. స్థానిక ఆస్థాన మండపంలో ఉదయం 7 గంటలకు స్థానిక యూనియన్ బ్యాంకు వారిచే జరిగే హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది తప్పక హాజరు కావాలని కోరారు.

***రేపు కాణిపాకంలో ఉచిత వైద్యశిబిరం*** తిరుపతి నారాయణాద్రి హాస్పిటల్, వాసన్ ఐకేర్ హాస్పిటల్ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9న కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ వెంకటేశు తెలిపారు.స్థానిక ఆస్థాన మండపంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు జరిగే ఈశిబిరాన్ని దేవస్థానంస ఇబ్బంది, భక్తులు, ఆలయ ఉభయదారులు, పరిసర గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మొక్కుబడిగా ముగిసిన ఐరాల మండల మీట్

**ఐరాల, మార్చి 7 (ప్రభాతవార్త):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి మూడు నెలల కొకసారి జరిగే ఐరాల మండల పరిషత్ సర్వసభ్యసమావేశం గురువారం మొక్కుబడిగా సాగింది. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ చింతం మోహన్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభమైన సమస్యల గురించి సభ్యులు ఎవ్వరూ

## ప్రభుత్వ పాఠశాలల్లో దొంగలు పడ్డారు !!

రామకుప్పం, మార్చి 7 (ప్రభాతవార్త)

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో దొంగలు పడడంతో ప్రధానోపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని అంకిరెడ్లపల్లి, పల్లికుప్పం ప్రాథమిక పాఠశాలలు, పంద్యాలమడుగు జడ్పీ హైస్కూళ్లలో చోరీలు జరిగినట్లు హెచ్ఎంలు గుర్తించారు. స్కూల్లో పిల్లలకు వండేందుకు నిల్వ ఉన్న బియ్యం బస్తాలు, వంటనూనె, వంట సామగ్రి తదితరాలను గుర్తు తెలియని వ్యక్తులు పట్టుకెళ్లినట్లు హెచ్ఎంలు తెలిపారు. ఈమేరకు పోలీసులకు, విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

## పొలాలకు నిప్పు : రూ. 25వేలు ఆస్థినష్టం

**చౌడేపల్లి, మార్చి 7 (ప్రభాతవార్త)** పొలాలనికి నిప్పంటుకొని రూ. 25వేలు ఆస్థినష్టం వాటిళ్ళిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. అగ్నిమాపక కేంద్ర అధికారి సుబ్బరాజు కథనం మేరకు... చౌడేపల్లి-పుంగనూరు ప్రధాన రహదారి 29ఎ.చింతమాకులపల్లి మలుపులోని గోకులకృష్ణకు చెందిన చింతతోపు, టమోటాపంటకమర్చిన వెదురుకు నిప్పంటుకొంది. స్థానిక రైతులు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. పుంగనూరు నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను పూర్తిగా అదుపు చేసారు. ఈ ప్రమాదంలో రూ. 25వేల వరకు ఆస్థినష్టం వాటిళ్ళిందని సుబ్బరాజు తెలిపారు.

## జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్‌కు మాతృవియోగం



**సదుం, మార్చి 7 (ప్రభాతవార్త** రాష్ట్ర వైఎస్సార్సీపీ కార్యదర్శి, జెడ్పీమాజీ వైస్‌చైర్మన్ పెద్దిరెడ్డి తల్లి పెద్దిరెడ్డి కృష్ణమ్మ(85) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఇంటి వద్ద ఉన్న ఆమెకు సాయంత్రం గుండెనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు సదుం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకు వచ్చారు. పరీక్షించిన డాక్టర్లు మృతిచెందిందని తెలిపారు. ఆమె అంత్యక్రియలు గురువారం సాయంత్రం యర్రాతివారిపల్లెలో నిర్వహించారు. ఆమె మృతదేహాన్ని మంత్రి పెదిరెడ్డితో పాటు తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి,చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప,జడ్పీ చైర్మెన్ గోవిందప్ప శ్రీనివాసులు,జడ్పీ సీఈఓ ప్రభాకరరెడ్డి తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు.

## క్విజ్ పోటీలలో స్టేట్‌ఫస్ట్



**సదుం, మార్చి 7 (ప్రభాతవార్త** సదుంలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎం.లీలాధర్ అనే విద్యార్థి గత డిసెంబరు 21,22 తేదీలలో ఫిట్ ఇండియా క్విజ్ పోటీలలో పాల్గొన్నాడు. దాని ఫలితాలు గురువారం వెలువడ్డాయి. అందులో ఆవిద్యార్థి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. దీనితో ఆవిద్యార్థిని గురుకుల పాఠశాల కన్వీనర్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి,గైడ్ టీచర్ ఆంజనేయులులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## పారదర్శకంగా ఎన్నికల విధులు

**చిత్తూరు, మార్చి 7 (ప్రభాతవార్త):** నగర పాలక సంస్థ పరిధిలో ఎన్నికల విధులను పక్కాగా, పారదర్శకంగా నిర్వర్తించాలని ఏఆర్ఓ, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి అమలుపై గురువారం కమీషనర్ డాక్టర్ జె.అరుణ వార్డు ప్లానింగ్, శానిటేషన్, ఎన్విరాన్మెంట్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశం వుండటంతో క్షేత్ర స్థాయిలో తగు ఏర్పాట్లతో సిద్ధంగా వుండాలన్నారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన వెంటనే వార్డు పరిధిలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా, ఓటర్లను ప్రలోభ పెట్టేలా వుండే రాజకీయ పరమైన బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లను పూర్తి స్థాయిలో తొలగించాలని ఆదేశించారు. వార్డు స్థాయిలో ఎన్నికల నిబంధనలను పారదర్శకంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎసిపి రామకృష్ణుడు, ఇన్‌ఛార్జీ ఎంహెచ్ఓ చిన్నయ్య,డిఇలువెంకటప్రసాద్, రమణలు, ఎఇలు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిసీలపై చంద్రబాబుకు కపట ప్రేమ



**బంగారుపాళ్యం, మార్చి 7 (ప్రభాతవార్త):** వెనుకబడిన తరగతుల జాతులపై టిడిపి అధినే చంద్రబాబునాయుడు కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ ఎంబి కుమార్ రాజా ఆరోపించారు. గురువారం బంగారుపాళ్యంలోని ఆయన స్వగృహంలో బిసీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంబి కుమార్‌రాజా మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే నారా చంద్రబాబునాయుడుకు బిసీలు గుర్తుకు వస్తారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బిసీల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లప్ప, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ అమరనాద్, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మురళీశ్వర్, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సుబ్రమణ్యం, సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, జిల్లా వైకాపా నాయకులు సురేంద్రబాబు, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## కుప్పం అభివృద్ధి చంద్రబాబు చలవే

– రాష్ట్ర తెదేపా ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు



**కుప్పం, మార్చి 7 (ప్రభాతవార్త** కుప్పం నియోజకవర్గ అభివృద్ధి తెదేపా అధినేత చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక తపాలరాజ వీధి, రాములవారి గుడి వీధిలో ఆయన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-19 మధ్యకా లంలోనే కుప్పం అభివృద్ధికి దాదాపు రెండువేల కోట్లు ఖర్చు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. 1989నాటికి రాష్ట్రంలో ఓ మారుమూల ప్రాంతంగా ఉన్న కుప్పానికి దేశ విదేశాల్లో పేరు తెచ్చిన వ్యక్తి చంద్రబాబే అన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, మౌలిక వసతులు తదితరాల కల్పనకు కృషి చేశారన్నారు. కుప్పంను గతంలో ప్రయోగశాలగా మార్చి సిఎంగా ఉన్నప్పుడు చం ద్రబాబు ప్రతి పథకాన్ని కుప్పం నుంచే శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నేతలు గోపినాథ్, డా॥ వెంకటేష్, మంజు, సుబ్బు, దయాకర్, బాలాజీ, నాయుడు, జయరాం, జాలు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా..జనసేన పొత్తుతో వైకాపా చిత్తు

– ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, మార్చి 7 (ప్రభాతవార్త** తెలుగుదేశంపార్టీ, జనసేన పొత్తుతో అధికార వైకాపా చిత్తుగా ఓడడ ం ఖాయమని ఎమ్మెల్సీ,సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం స్థానిక లక్ష్మీపురం 25వవార్డులో ఆయన గతం గుర్తు చేసుకుందాం..బాబు రుణం తీర్చుకుందాం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా,జనసేన పొత్తుతో వైకాపాలో వణుకుపుట్టిందన్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు సిఎం జగన్‌కు బైబై చెబుతూ బయటకు వచ్చేస్తున్నారన్నారు. తెదేపా అధికారంలో రాగానేసూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పేరిట చదివే ప్రతి పిల్లాడికి 15వేలు, 18-59ఏళ్ల మహిళలకు ప్రతినెలా రూ 1500లు, ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. కార్యక్రమాల్లో చంద్రబాబు కార్యదర్శి మనోహర్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, నేతలు రవి, కాణిపాకం వెంకటేష్, బాలు, ఉమాపతి, శంకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మల్లప్పకొండకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

కుప్పం, మార్చి 7 (ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా గుడుపల్లె మండలం మల్లప్పకొండకు శుక్రవారం కుప్పం నుంచి ఇరవై ఆర్టీసీ బస్సులను ఏర్పాటుచేస్తున్నట్లు డిఎం పెంచలయ్య తెలిపారు. ఉదయం 6గంటలనుంచి రాత్రి 8గంటల దాకాబస్సులుభక్తులకుఅందుబాటులోఉంటాయన్నారు.ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉర్దూ స్కూళ్లలో రంజాన్ సందర్భంగా ఒంటిపూట తరగతులు

**కుప్పం, మార్చి 7 (ప్రభాతవార్త** ముస్లిం సోదరులకు రంజాన్ మాసం వస్తున్న నేపథ్యంలో ఉర్దూ పాఠశాలల్లో ఒంటిపూట తరగతులు నిర్వహించాలని ఆదేశిస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ కమీషనర్ సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 12వతేది నుంచి ఏప్రిల్ 10వతేది వరకు ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 1.30గంటల దాకా తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈనిబంధనలు ఉర్దూ పాఠశాలలకు మాత్రమే వర్తిస్తాయన్నారు.

## స్కూటర్‌ను ఢీకొన్న ట్రాక్టర్ : తండ్రీ కొడుకులకు గాయాలు

చౌడేపల్లి, మార్చి 7 (ప్రభాతవార్త

స్కూటర్‌ను ట్రాక్టర్ ఢీకొని తండ్రీకొడుకులు గాయపడగా వారిలో ఒకరి ఆరోగ్య పరిస్థితి విషమించింది. పట్టణంలోని పలమనేరు మార్గంలోని నేతాజీనగర్ వద్ద యు టర్న్ తీసుకొంటున్న స్కూటర్‌ను పలమనేరు మార్గం వైపు వస్తున్న ట్రాక్టర్ ఢీకొన్నది. ఈప్రమాదంలో మండలంలోని గడ్డంవారిపల్లి పంచాయతీ చిన్నకంపల్లి(యల్లంపల్లి)కి చెందిన తండ్రీ కొడుకులు వెంకట్రమణ(60), శ్రీనివాసులు(35)లకు గాయాలయ్యాయి. వారిలో శ్రీనివాసులు కుడికాలులోకి స్కూటర్ కిక్కర్‌రాడ్ దిగిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలపాలైన శ్రీనివాసులును వైద్యులు తిరుపతి రుయాకు సిఫారస్సు చేసారు. కాగా ట్రాక్టర్ స్కూటర్ ఢీకొని పక్కనే నిర్మాణంలో వున్న ఇంటి వైపు వెళ్ళింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## అక్రమ మద్యం బాటిళ్లు పట్టివేత

**గూడూరు, మార్చి 7 (ప్రభాతవార్త** గూడూరు రెండో పట్టణంలోని కోర్టు సెంటర్ వద్ద ఉన్న ఉషా కూల్‌డ్రింక్ షాప్‌లో 152 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని, దుకాణ యజమానిని అరెస్టు చేశామని గూడూరు ఎస్ఈబి సిఐ రమేష్ పేర్కొన్నారు. గూడూరు రెండో పట్టణంలోని ఎస్ఈబి కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబి డిటిఎఫ్ఎస్ఐ విజయకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ



**చిల్లకూరు, మార్చి 7, (ప్రభాతవార్త**

రోటరీ వారోత్సవాల్లో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చిల్లకూరు శేషమ్మ మున్సిపల్ హైస్కూల్ నందు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారిణులకు క్రీడా దుస్తులు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ రోహిణి మాట్లాడుతూ రోటరీ వెస్ట్ క్లబ్ వారం రోజులు పాటు ప్రతి రోజు కార్యక్రమాలు చేయటం అందులో భాగంగా చిల్లకూరు శేషమ్మ పాఠశాలలో క్రీడా దుస్తులు ఇవ్వడం సంతోషమని, దాత అయిన బండి ధనంజయ రెడ్డిని అభినందిస్తున్నానని అన్నారు. క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్, దాత ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలో చదివానని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సనత్ కుమార్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఇన్చార్జి వేదవతి, ధనంజయ రెడ్డి, ఎస్ఎల్ఎన్ బాబు, నాసిన నాగులు, విజయ భాస్కర్ రెడ్డి, గిరిబాబు, డివి సుబ్రమణ్యం, కోట కృష్ణ, గుబ్బ చంద్రశేఖర్, విజయ్ కుమార్ రెడ్డి, బలరామిరెడ్డి, పిఈటి సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శివశంకరా.. భక్త శుభంకరా..

**కోట, మార్చి 7 (ప్రభాతవార్త** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోట మండలంలోని శివాలయాలు సిద్ధమయ్యాయి. కోట, గూడలి కొండ, చిట్టేడు, ఊనుగుంటపాలెం, కొత్తపట్నం తదితర గ్రామాల్లోని శివాలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. గూడలి కొండపై భీమేశ్వరస్వామి ఆలయంలో స్వామివారు, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించారు. శుక్రవారం రాత్రి ముత్యాల తలంబ్రాలతో శివపార్వతుల కల్యాణం వైభవంగా జరగనుంది. రాత్రి 8 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు లింగోద్భవం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయి. కొండపైకి భక్తులకు రానుపోను ఉచితంగా నేదురుమల్లి ఫౌండేషన్ సౌజన్యంతో వాహనాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం కొండమీదకు వచ్చి స్వామివారిని దర్శించుకునే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలను వేమారెడ్డి షనీల్‌రెడ్డి, చెందోడు సర్పంచ్ దేవారెడ్డి నాగూర్‌రెడ్డి, గూడలి ఉపసర్పంచ్ పల్లిముల్లు విజయసారధిరెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ప్రతి సంవత్సరం నేదురుమల్లి ఫౌండేషన్ ఛైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి దాతృత్వంతో కొండపై అత్యంత వైభవంగా శివరాత్రి మహోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది.

## అట్టహాసంగా ప్రారంభమైన జాతీయ స్థాయి సాంకేతిక విద్యాసదస్సు



**కోట, మార్చి 7 (ప్రభాతవార్త** కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాల లో ఇసిఇ విభాగం ఆధ్వర్యంలో గురువారం జాతీయ స్థాయి సాంకేతిక విద్యా సదస్సు ఆక్సి యన్-2కె24 అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఇంజనీర్స్ ఛైర్మన్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న, ఐఇటిఇ, కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలల్లో ఇసిఇ విభాగం ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ వి.ఆదినారాయణ మాట్లాడుతూ సాంకేతిక అభివృద్ధి, వాటి అనువర్తనాలు పర్యావరణానికి విఘాతం కలిగించకుండా పర్యావరణ పరిరక్షణకు సాంకేతిక అభివృద్ధిని జోడించేలా దోహదం చేస్తాయన్నారు. పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్ తదితర పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ హరినాథరెడ్డి, సమన్వయకర్త అబ్రహం, నాగార్జునరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు కళాశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు అబ్బురపరిచారు.

## జనరిక్ ఔషధ మందులు ప్రజలకు ఎంతో మేలు



**కోట, మార్చి 7 (ప్రభాతవార్త** తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం లభించే జనరిక్ మందులను ప్రజలు కొనుగోలు చేయాలని ఊనుగుంటపాలెం సొసైటీ సిఇఓ శ్రీనివాసులరెడ్డి కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఊనుగుంటపాలెం సొసైటీ వారు కోటలో ప్రధానమంత్రి జన ఔషది కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి ఎలాంటి ఆర్థిక భారం కాకుండా ప్రధానమంత్రి నరేంద్రమోడీ తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య ప్రయోజనం కలిగేలా ప్రధానమంత్రి జన ఔషది కేంద్రాలను దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేశారని చెప్పారు. కోట మండలంలోని ప్రజలు కోటలోని జనరిక్ ఔషద మందులను కొనుగోలు చేసి తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం పొందాలని కోరారు.

## తడ ఆలయాల్లో మొదలైన మహాశివరాత్రి వేడుకలు



**తడ, మార్చి 7 (ప్రభాతవార్త** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గురువారం నుంచే తడ ఆలయాల్లో వేడుకలు మొదలయ్యాయి. శుక్రవారం మహాశివరాత్రికి భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు చేపడుతున్నారు. తడ మండలంలోని నాలుగు ఆలయాల్లో ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. గురువారం మండల పరిధిలోని అండగుండల మార్గంలో ఉన్న పాడిమిట్ట నాగలింగేశ్వరస్వామి ఆలయంలో గణపతి హోమం, నవగ్రహ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్వజారోహణంతో పాటు గోపూజలు కూడా జరిపారు. తడ మండలం వాటంబేడు ప్రసన్న విశాలాక్షి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో గురువారం సాయంత్రం మృత్యుంజయ హోమం, రుద్రహోమంతో పాటు పరివార దేవతలకు కూడా ప్రత్యేక హోమం జరిపి ఉత్సవాలు మొదలుపెట్టారు. చినమాంబట్టులోని గంగా అన్నపూర్ణేశ్వరిదేవి కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం జరిపారు. గంగమ్మగుడి నుంచి సారె తీసుకొచ్చి ధ్వజారోహణం నిర్వహించారు. సాయంత్రం ఇక్కడ సహస్ర బిల్వార్చన, సహస్ర కుంకుమార్చనలు జరిపారు. తడకండ్రిగ పంచాయతీ పరిధిలోని బోడిలింగాలపాడులో ఉన్న భువనేశ్వరి సమేత భువనేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా గురువారం సందడి నెలకొంది. సమీప గ్రామాల నుంచి భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చి స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు.

## విజయసాయిరెడ్డిని కలిసిన నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి



**వెంకటగిరి టౌన్, మార్చి 7, (ప్రభాతవార్త** వైసిపి రీజనల్ కోఆర్డినేటర్, నెల్లూరు ఎంపి అభ్యర్థి అయిన విజయసాయి రెడ్డిని వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. విజయసాయిరెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి ఎంపి అభ్యర్థి అయినందుకు అభినందనలు తెలిపారు.భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని నేదురుమల్లి ధీమా వ్యక్తం చేసారు. విజయసాయిరెడ్డి నెల్లూరు జిల్లా వాసని ఆయన ఎంపిగా విజయం సాధించి జిల్లాను అభివృద్ధి బాటలో నడిపిస్తారని తెలిపారు. పలు అంశాలపై ఇరువురు చర్చించారు.

## కొండ కింద గ్రామాలను అభివృద్ధి చేసింది మా కుటుంబమే

మాజీ మంత్రి రాజ్యలక్ష్మి



**వెంకటగిరి టౌన్, మార్చి 7, (ప్రభాతవార్త**

కొండకింద గ్రామాలను అభివృద్ధి చేసింది మా కుటుంబమేనని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి తెలిపారు. మండలంలోని పాలకొం డ సత్రం, పాలెం కోట, మొక్కలపాడు గ్రామాల్లో పర్యటించి పలువురిని పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండగుట్టు గ్రామాల్లో కరువు ఎక్కువగా ఉందని రైతుల కోసం మాజీ సిఎం జనార్ధన్ రెడ్డి గొడ్డేరు ఆనకట్టను నిర్మించారని చెప్పారు. అన్ని చెరువులకు గొడ్డేరు ఆనకట్ట నుంచి నీటిని నింపే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గొడ్డేరు ఆనకట్ట వల్ల రైతులు కరువులు జయించినట్లు తెలిపారు. గ్రామాలకు రోడ్డు నిర్మాణం నేదురుమల్లి కల అని తెలిపారు. బిడ్డ రాంకుమార్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## 6163 మంది తుఫాన్ బాధితులకు బియ్యం, కందిపప్పు మంజూరు

**వాకాడు, మార్చి 7, (ప్రభాతవార్త** గత సంవత్సరం డిసెంబర్ మొదటి వారంలో సంభవించిన మీచౌంగ్ తుఫాను వలన భారీ వర్షాలు, వరదల్లో నష్టపోయిన బాధితులకు నూతనంగా 6163 మంది బాధితులకు బియ్యం, కందిపప్పు మంజూరైయిందని తహశీల్దార్ ఎన్‌వి నరసింహారావు తెలిపారు. గురువారం నుండే మండలంలోని పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడతలో 6563 మంది బాధితులకు బియ్యం, కందిపప్పు పంపిణీ చేసామన్నారు. మొత్తం 12726 మంది తుఫాన్ బాధితులకు బియ్యం, కందిపప్పు అందించామన్నారు. నూతనంగా 6163 మంది బాధితులకు బియ్యం, కందిపప్పు మంజూరు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

***– వాకాడు సొసైటీ ఛైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి హర్షం..***

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీచౌంగ్ తుఫాన్ వలన నష్టపోయిన బాధితులకు మండలంలోని మిగిలిన పేద ప్రజలకు బియ్యం, కందిపప్పు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. అదే విధంగా సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## కక్షసాధింపుల్లో భాగమే పోలీసు సోదాలు

**గూడూరు, మార్చి 7, (ప్రభాతవార్త** రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగానే వైసిపి ఆదేశాలతో జనసేన సిబ్బంది నివసించే ప్రాంతాల పై పోలీసులు సోదాలు చేసి అక్రమ కేసులు పెట్టిన భయబ్రాంతులకు గురి చేసే ప్రయత్నాలు చేయడం దారుణమని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ అన్నారు. గూడూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళగిరి ప్రాంతంలో జనసేన పార్టీకి పనిచేసే సిబ్బంది నివసించే అపార్ట్మెంట్‌లో పోలీసులు బుధవారం అర్ధరాత్రి అక్రమంగా చొరబడి కారణాలు ఏమి చెప్పకుండా అపార్ట్మెంట్‌లో గంజాయి పొట్లాలు పెట్టి అక్రమ కేసులు పెట్టేందుకు ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు. వైసిపి పతనం మొదలైందని అందుకే ఇలాంటి కక్ష్య పూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. వైసిపి నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తూ జనసేన నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టే పోలీసు అధికారులు జనసేన, టిడిపి ప్రభుత్వం వచ్చాక తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టికాల వంశీకృష్ణ, కార్యదర్శులు పోనుగంట అవినాష్, మట్టింపాటి సనత్, చిమలదిన్నె పెంచలయ్య, సాయి కిరణ్, మగ్గం నాని తదితరులు పాల్గొన్నారు.

## ఉపఖజానా కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కిలివేటి

నాయుడుపేట టౌన్, మార్చి 7 (ప్రభాతవార్త

నాయుడుపేట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన డివిజల్ ఉపఖజానా కార్యాలయాన్ని సూళ్ళూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ అందరికి అందుబాటులో డివిజనల్ ఉపఖజానా కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సార్వ త్రిక ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి సంక్షేమం గుర్తించి ఆశీర్వదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపాల్టి చైర్మన్ కటకం దీపిక,ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి, వైసిపి నాయకులు కలికి మాధవరెడ్డి, కటకం జయరామయ్య,తదితరులు ఉన్నారు.

## ఇద్దరికీ తీవ్ర గాయాలు

వాకాడు, మార్చి 7, (ప్రభాతవార్త

మండల కేంద్రమైన వాకాడులోని గొల్లపాలెం గ్రామంలో గురువారం ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు కథనం మేరకు గొల్లపాలెం గ్రామంలో గురవయ్య, వెంకటేశ్వర్లు వారు ఆరబెట్టేందుకు ధాన్యం తెచ్చుకున్నారు. కావలి గున్నయ్య ధాన్యం పక్కన వేయడంతో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో కావాలి గున్నయ్య కుటుంబ సభ్యులు, అనుచరులు కలిసి గురవయ్య, వెంకటేశ్వర్లు పై దాడి చేసి కొట్టి గాయపరిచారు. పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.

## రైతుల అబివృద్దే మాప్రభుత్వ లక్ష్యం ...ఎమ్మెల్యే కిలివేటి

దొరవారిసత్రం మార్చి 07 (ప్రభాతవార్త;

రాష్ట్రంలో రైతులను అన్నివిదాల అబివృద్ది చేయడమే మాప్రభుత్వ లక్ష్యమని సూళ్ళూరుపేట శాసన సభ్యులు కలివివేటి సంజీవయ్య తెలిపారు.ఆయన గురువారం దొరవారిసత్రం మండలం వెదురుపట్టు ఎస్‌టికాలని నుండి దుప్పలవారికండ్రిగకు బిర్జినిర్మాణ పనులకు శంకుస్థాపన చేపట్టారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లడుతూ రాష్ట్రంలో రైతులను అన్నివిదాల అబివృద్ది చేసేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని కృషిచేస్తున్నారన్నారు.డిసంబరు నెలలో తుపాన్‌కు పంటనష్టపోయిన రైతలకు నష్టపరిహారం అందించడం జరిగిందన్నారు.అందులో బాగంగా సూళ్ళూరుపేట నియోజకవర్గానికి 3కోట్ల98లక్షలు నిదులు మంజూరు చేశారని తెలియజేశారు.పేదప్రజలు అబివృద్ది జగన్‌మోహన్‌రెడ్డితోనే సాద్యమౌతుందన్నారు.ఆయన వెంట చెంగాళమ్మ ట్రస్ట్‌బోర్డు చేర్మెన్ దువ్వూరు బాలచంద్రరెడ్డి,గోపాల్‌రెడ్డి,సుదాకర్‌రెడ్డి,ప్రాజెక్ట్ డిఈ చైతన్య,తదితర వైసిపి నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది

-ప్రలోభాలు...బెదిరింపులకు కాలం చెల్లింది -ఎమ్మెల్యే చెవిరెడ్డికి రోజులు దగ్గర పడ్డాయి

-చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



**తిరుపతిరూరల్, మార్చి07 ప్రభాతవార్త:** ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని...ఎమ్మెల్యే చెవిరెడ్డిని ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయని చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మీ ఇంటికి వద్దకు మీ పులివర్తి నాని-బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం తిరుపతిరూరల్ ముండ్లపూడి గ్రామ పంచాయతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిని నానికి గ్రామస్తులు గజమాలతో సత్కరించి, హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పులివర్తి నాని మాట్లాడుతూ ప్రలోభాలకు, బెదిరింపులకు కాలం చెల్లిందని, ఎమ్మెల్యే చెవిరెడ్డిని ప్రజలు ఇంటికిపంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని జోస్యం చెప్పారు.. వైసిపి నాయకులు చెవిరెడ్డిపై తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని, వైకాపాకు ఓటు వేయాలని ఎవ్వరు అడిగే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ 5సంవత్సరాల వైకాపా పాలనలో ప్రజలు విసిగివేజారిపోయి ఉన్నారని, టిడిపికి పట్టం కట్టడానికి ప్రజలకు సిద్దంగా ఉన్నారని తెలిపారు.చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నానిని గెలిపించుకోవాలని కోరారు.

## రైళ్ళలో దొంగతనాలు చేసే వ్యక్తి అరెస్టు

మూడు లక్షల రూపాయలు వస్తువులు స్వాధీనం



**రేణిగుంట, మార్చి 7 ప్రభాతవార్త:** రైళ్ళల్లో ఏసీ భోగీల్లో దొంగతనాలకు పాల్పడుతున్న రాజస్థాన్‌కు చెందిన యువకుడిని తిరుపతి ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు సంయుక్తంగా వలపన్ని గురువారం అదుపులోకి తీసుకున్నారు. రైల్వే పోలీసుల కథనం మేరకు రాజస్థాన్‌కుచెందిన కాలురాము అనే యువకుడు రైళ్ళలోని ఏసీ భోగీలను టార్గెట్ చేసుకుని దొంగతనాలకి పాల్పడేవాడు. నిందితుడు కేరళ ఎక్స్‌ప్రెస్‌లో 1,60,000 రూపాయలు విలువగల రెండు ఐఫోన్లు, సెవెన్ హిల్స్ ఎక్స్‌ప్రెస్‌లో 1,70,000 రూపాయల విలువైన 30 గ్రాముల బంగారు మంగళ సూత్రాన్ని దొంగలించాడు. ఆర్పీఎఫ్ గుంతకల్ డీఎస్పీ మురళీకృష్ణ, జీఆర్పీ డివిజన్ ఎస్పీ చౌడేశ్వరి ఆదేశాలతో ఆర్పీఎఫ్ సీఐ మధుసూదన్, ఎస్ఐ రాంబాబు, జీఆర్పీ సీఐ హేమసుందర్‌రావు, ఎస్ఐ ధర్మేంద్ర తమ సిబ్బందితో నిందితుని కోసం నిఘా పెట్టారు. తిరుపతి రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. తమదైన రీతిలో విచారణ జరపగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అంగీకరించాడు. అతని నుంచి సుమారు రూ.3,30,000 విలువగల రెండు ఐఫోన్లు, బంగారు మంగళ సూత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు.

## తిరుపతిలో స్థానిక బలిజనేతకే సీటు కేటాయించాలి

బలిజ నేతల డిమాండ్



**తిరుపతి హెల్త్, మార్చి 7, ప్రభాతవార్త**

మూడు దశాబ్దాలుగా తిరుపతిలో బలిజలదే హవా, ఏ పార్టీలో సీటు ఇచ్చినా సరే, ఆ సీటును బలిజనేతలకే కేటాయించాలని, రాయలసీమ వ్యాప్తంగా తిరుపతిలో ఎక్కువ శాతం బలిజలు ఉన్నారని, మొట్టమొదట గెలిచే సీటు కూడా తిరుపతినే అని బలిజ నేతలు స్పష్టం చేసారు. పార్టీ అధినేతల వద్ద అంగబలం, ధనబలం చూపించి తిరుపతి సీటు కోరుచున్న వారికి స్థానికంగా మేము సహకరించమని, తిరుపతికి ఎవరైనా రావచ్చు, స్వామి వారిని దర్శనం చేసుకోవచ్చు అంతేగాని సీటు అడిగితే మాత్రం చూస్తూ ఊరుకోబోమని అన్నారు. ఆర్కాట్ కృష్ణప్రసాద్ బలిజ సేన ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు హోటల్‌లో గురువారం బలిజ వ్యాపారవేత్తలు, బలిజ కుల సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేసారు. సమావేశంలో క్రికెట్ విజయ్, డా. కరుణానిధి, హేమకుమార్, వంశి, శంకర్, రఘు, హరిప్రసాద్, జిఎస్ ప్రసాద్, ఊక ఆదినారాయణ, బెల్లంకొండ సురేష్, గుట్టా నాగరాజు రాయల్, అబ్బులు, ఆది, దేవరాజులు, కిట్టు, సురేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ రేడియేషన్ అంకాలజీ విభాగంచే వర్క్ షాప్

**తిరుపతి హెల్త్, మార్చి 7, ప్రభాతవార్త** శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ రేడియేషన్ అంకాలజి విభాగం ఆధ్వర్యంలో లైవ్ డెమోన్‌స్ట్రేషన్ అనే అంశం పై శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు వర్క్ షాపును నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలిపారు. వర్క్ షాప్ ఆర్గనైజింగ్ కార్యదర్శి డా. ప్రణాబంధ్ దాస్, డా. యామిని, డా. సుసాన్, డా. అవినాష్‌లు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రేడియేషన్ ఆంకాలజి విభాగాధిపతి వర్క్ షాప్ ఆర్గనైజింగ్ ఛైర్ పర్సన్ డా. బివి సుబ్రమణియన్ మాట్లాడుతూ గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ రేడియోథార్మిక చికిత్సలో ఎక్స్‌ట్రనల్ బీమ్ రేడియోథెరఫి తరువాత బ్రాకీథెరఫీ అంతర్భాగంగా వుంటుంది. బ్రాకీథెరఫీ రెండు విధాలుగా ఇవ్వచ్చును అందులో మొదటిది ఇంట్రాకానిటరీ రెండోవది ఇంటర్షియల్ ఎక్స్టెనల్ బీమ్ రేడియోథెరఫి తరువాత ఎక్కువ కణిత మిగిలి వుంటే ఇంటర్ స్టేషియల్ ప్రక్రియ ఉపయోగిస్తారని పేర్కొన్నారు. వర్క్ షాప్ ఆర్గనైజింగ్ కార్యదర్శి డా. ప్రణాబంధ్ దాస్ మాట్లాడుతూ గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ యొక్క ఇంట్రాకానిటరీ బ్రాకీథెరపీ 85 - 90 శాతం పేషంట్లకు ఉపయోగపడుతుందని, మిగిలిన పేషంట్స్ ఇంటర్నేషియల్ ప్రక్రియ ద్వారా లాభపడుతారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రేడియేషన్ అంకాలజి వైద్యులు, సిబ్బంది, పిజి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ ప్రక్రియ చేసే విధానంను లైవ్ వీక్షించి దీని యొక్క ఆవశ్యకతను తెలుసుకోవడం జరిగింది.

## బాధితులకు సిపాయి భరోసా



**శ్రీకాళహస్తిరూరల్, మార్చి 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండలం తొండమనాడు గ్రామంలో గురువారం రష్ అధినేత, ఎంఎల్సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ఓ బాధిత కుటుంబానికి సిపాయి భరోసా కార్యక్రమాల్లో నిత్యావసర సరకులను అందించారు. ఆయన మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకొనుటకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపుమదుసూధనరెడ్డి సూచనలతో సహకారాలను అందిస్తున్నామన్నారు. తొండమనాడు గ్రామానికి చెందిన టి.వినయ్ అనారోగ్యంతో మృతి చెందారు. తల్లిదండ్రులు చదువుకొనుటకు పంపితే మార్కులు తక్కువ వచ్చాయని ఆత్మహత్య చేసుకోవటం శోచనీయం అన్నారు.ఆతని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తమ వంతు సహాయంగా 42 రకాల నిత్యావసర సరకులను కుటుంబానికి అందించారు. మీకు ఏ ఆవసరం వచ్చినా నేనున్నానని మరచిపోకండి అని డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. డాక్టర్ బాబు, డాక్టర్ వెంకటాద్రి, డాక్టర్ శ్రీను,వై మూర్తి, పాస్టర్ దేవి ప్రసాద్,భాస్కర్ పాల్గొన్నారు

## వలసలే దేశం విజయానికి సంకేతం: రిషితారెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్, మార్చి 7 ప్రభాతవార్త**

రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం విజయానికి సంకేతమే పోలోమని అధికార పార్టీ నుంచి వలసలే అని శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి అన్నారు. నాడు ఒక్క ఛాన్సు అంటూ గద్దెనెక్కి నేడు పనులతో గుద్దుతున్నారని ధ్వజమెత్తారు

**టిడిపిలో చేరిన యువకులు:** శ్రీకాళహస్తి మండలంలో ఇటీవల ప్రచారానికి వెళ్ళిన ప్రతి చోట గ్రామస్థులు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు.ముచ్చివోలు,అక్కుర్తి,రేపల్లె గ్రామాల నుంచి బిళ్ళు కృష్ణయాదవ్,ఆశోక్ యాదవ్,చెంచుకృష్ణయాదవ్, అనందరెడ్డి,రామ్‌పెంచలయ్య కృష్ణయ్య, నాగరాజు వారి సహచరులు సుమారు 200 మంది పార్టీలో చేరినట్లు ప్రకటించారు.



## బొజ్జలరిషితారెడ్డికి ఘనస్వాగతం

**తొట్టంబేడు, మార్చి 7 ప్రభాతవార్త**

ఇంటింటికి బొజ్జల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని శివనాళపపాళెం,శివనాదపురం, రామలింగాపురం ఎస్టీ కాలనీ, రామచంద్రాపురం గ్రామాల్లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జలరిషితారెడ్డిలు ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి, రాష్ట్ర కార్యదర్శివ గాలిచలపతినాయుడు, మండల అధ్యక్షుడు గాలిమురలీనాయుడు, మాజ జడ్పీటిసి వెంకటాచలం, జయచంద్రనాయుడు, మునిరత్నంన, ప్రతాప్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, గ్రామ నాయకుల మాజీ సర్పంచ్ శంకరయ్య, మోహన్, మాజీ ఎంపిటిస నాగరాజు, మనోహర, కరీం, బషీర, కరీముల్లా, గోపాల్, రమేష్, సుబ్రమణ్యం, సరోజనమ్మ,రత్నమ్మ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నాయకుడికి పరామర్శ

**తొట్టంబేడు, మార్చి 7 ప్రభాతవార్త**



స్వర్గీయ నందమూరి తారకరామారావు అభిమాని, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చిట్టత్తూరు గ్రామానికి చెందిన వేణురెడ్డిని గురువారం రాష్ట్ర తెదేపా కార్యదర్శి డా. దశరధాచారి, వన్నెకులక్షత్రియ సాధికారసమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్‌రవి, బిసిరాష్ట్రవిభాగం కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్‌రావు, సాం స్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శినె మల్లూరు సుబ్రమణ్యం, పేట బాలాజారెడ్డి, మనిరాజయాదవ్, బీమాలబాస్కర్, మణి పాల్గొన్నారు..

## మండలంలో బిజెపి విస్తృత ప్రచారం

**.తొట్టంబేడు, మార్చి 7 ప్రభాతవార్త** బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాలతో, రాష్ట్ర కార్యదర్శి మరియు నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా.ఆనంద్ కుమార్ సూచనలతో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బిజెపి నాయకులు అలుపెరగకుండా పర్యటించి కోలా.ఆనంద్ గెలుపుకోసం విస్తృతం చేశారు. ఇందులో భాగంగా మండలంలోని చేమూరు, గుండేలిగుంట గ్రామాల్లో ప్రతి ఓటరు యొక్క ఇంటికి వెళ్ళి మోదీ సంక్షేమ పథకాల గురించి తెలుపుతూ కరపత్రాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో పార్టీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటిగోపాల్, మండల పార్టీ అధ్యక్షుడు వేడాం.కృష్ణయ్య, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శిరవి ఆచారి, పలువురు మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెల రూపురేఖలు మారింది - మంత్రి రోజా



**పుత్తూరురూరల్, మార్చి 7 ప్రభాతవార్త:** ప్రస్తుత ప్రభుత్వంలో పల్లె రూపురేఖలు మారిందని మంత్రి రోజా అన్నారు. గురువారం పుత్తూరు రూరల్ మండలంలో రూ.2 కోట్ల మేర చేపట్టిన అభివృద్ధి పనులైన పరమేశ్వర మంగళం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని తిరుమలకుప్పంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాలను వెల్నెస్ సెంటర్ భవనాలను ప్రారంభించారు. అక్కడే ఏర్పాటు చేయనున్న ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్‌కు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పాలనలో పల్లెల రూపురేఖలు మారిందన్నారు. ప్రజల చెంతకే పాలనను తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ, ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్, మండల కేంద్రాలకు వెళ్లే పని లేకుండా గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాలను నెలకొల్పిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో మేము సిద్ధం...మా బూతు సిద్ధం కార్యక్రమం

**కేవీబీ పురం, మార్చి 7 ప్రభాతవార్త:** కేవీబి పురం మండలం పవనవారి కండ్రిగ గ్రామంలో మేము సిద్ధం...మా బూతు సిద్ధం కార్యక్రమం గురువారం వైసీపీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ పార్టీ అధ్యక్షుడు, స్టేట్ హిస్టరీ అకాడమి డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య, ఎంపీపీ మునిలక్ష్మి నందకుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని అందరూ వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు దేరాల శ్రీనివాసులు యాదవ్, సరస్వతి రమేష్, మండల సచివాలయ కన్వీనర్ శాస్త్రిరాజు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రామ్మోహన్‌వర్మ, పవనవారి కండ్రిగ నాయకులు మునేంద్ర, భూపతి, బాలయ్య, వెంకటరత్నం, శంకరయ్య, భాస్కర్‌రెడ్డి, మునిరాజ, బాబు, కాటయ్య, మునిరాజ, సురేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సర్పంచ్ విజయ్, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి నిర్ణయాలు చారిత్రాత్మకం

**రేణిగుంట, మార్చి7 ప్రభాతవార్త:**

– మధుసూదన్‌రెడ్డి సేవలు అభినందనీయం



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల కోసం తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని వైసీపీ మండల ఇన్‌చార్జి పవిత్రరెడ్డి అన్నారు. మహిళలకు లబ్ధి చేకూర్చే ఆసరా కార్యక్రమాన్ని మండల వైసీపీ ఇన్‌చార్జి పవిత్రరెడ్డి, ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి సమక్షంలో గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 11.37 కోట్ల రూపాయలు చెక్కును లబ్ధిదారులకు పవిత్రరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ సుజాత, కో-ఆప్షన్ సభ్యులు అసన్ సాహెబ్, సింగిల్‌విండో అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సర్పంచ్‌లు బాబ్జిరెడ్డి, మంజుల, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు పేరూరు పురుషోత్తంరెడ్డి, వైసీపీ ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రసూల్, వైసీపీ ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, వైసీపీ ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షుడు రఫీ ఉల్ల, షబ్బీర్ అహ్మద్, జాన్‌బాబు, సయ్యద్ అలీ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రత ప్రమాణాలను పాటిస్తూ విధులు నిర్వహించాలి - రామకృష్ణారెడ్డి



**రేణిగుంట, మార్చి 7 ప్రభాతవార్త:** విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు భద్రతా ప్రమాణాలను తప్పని సరిగా పాటించాలని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణారెడ్డి అన్నారు. రేణిగుంట మండలం అమరరాజా కర్మాగారంలో గురువారం భద్రత వారోత్సవాలు భాగంగా కార్మికులకు ఉద్యోగులకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీస్, జిల్లా కలెక్టర్ లక్ష్మిశ ఆదేశాల మేరకు హిందుస్థాన్‌కోకోకోలా, ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్ లిమిటెడ్, సీఆర్ఎస్ భద్రత అధికారుల పర్యవేక్షణలో భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అమరరాజా ఎనర్జీ మొబిలిటీ భద్రత విభాగం అధికారులు సురేష్, డా. సురేష్‌రెడ్డి, హెచ్ఎస్‌సీ హెడ్ సురేష్, శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి, తిరుపతి సేఫ్టీ ఆఫీసర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సైన్స్‌టిస్టు సుధాకర్, రేణిగుంట తహసీల్దార్ నాగేశ్వరరావు, అమరరాజా సీనియర్ జనరల్ మేనేజర్ నళిని కుమార్, హెచ్ఎస్‌సీ హెడ్ సురేష్‌కుమార్, ఇండస్ట్రియల్ ఆపరేషన్ హెడ్‌శ్రీనివాసరావు, హెల్త్ ఆఫీసర్ డా. చంద్రబాబు, సేఫ్టీ హెడ్ సురేష్‌రెడ్డి, మండలవైద్యాధికారిడా. ఛత్రప్రకాష్‌రెడ్డి, కరకంబాడి సర్పంచ్, కార్యదర్శి రాజా, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సేవలు అభినందనీయం

**రేణిగుంట, మార్చి 7 ప్రభాతవార్త:** ఒణిగుంట మండలం చైతన్యపురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతుల కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సహసంచాలకులు డా. రమణ, గుంటూరు ఆచార్య, ఎన్.జి.రంగ విశ్వ విద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త ముకుందరావు, నిమ్మ పరిశోధన సంస్థ పధ్రాన శాస్త్రవేత్త నాగరాజు సంయుక్తంగా అన్నారు. రాస్‌కృషి విజ్ఞాన కేంద్రంలో గడిచిన సంవత్సరంలో చేసిన కార్యక్రమాలు రాబోయే సంవత్సరం చేపడుతున్న ప్రణాళికలపై ప్రముఖుల సలహాలు, సూచనల సేకరణపై గురువారం కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ సీనియర్ శాస్త్రవేత్త డా. శ్రీనివాసులు ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డా. సి.రమణ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డా.ఆర్.నాగరాజు, ప్రధాన శాస్త్రవేత్త గుంటూరు, తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పెరుమాలపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు వెంకటేశ్వర పశు వైద్య విద్యాలయం ప్రొఫెసర్లు, నాబార్డు అధికారులు, వ్యవసాయ, అనుబంధశాఖ అధికారులు, ఆకాశవాణి తిరుపతి అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు దత్తత గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

**రేణిగుంట, మార్చి 7 ప్రభాతవార్త:**

బాల్య వివాహాలు సాంఘిక దురాచారమే కాకుండా చట్ట విరుద్ధమని ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ మండల కో-ఆర్డినేటర్ జయలక్ష్మి అన్నారు. రేణిగుంట మండలం గురవరాజుపల్లి, చైతన్య పురం, మామండూరు, కృష్ణాపురం మల్లెమడుగు గ్రామాల్లో ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ బాల్య వివాహాలపై గురువారం అవగాహన కల్పించారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు బయసు పూర్తయ్యే వరకు వివాహాలు జరపకూడదన్నారు. వివాహాలు జరిపినా, వివాహాలకు ప్రోత్సహించిన కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు, ప్రగతి జయప్రకాష్ పాల్గొన్నారు.

## అరాచకాలు వద్దు..అభివృద్ధి చేసి చూపుతాం

-బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో డాక్టర్ హెలెన్



**సత్యవేడు, మార్చి07, ప్రభాతవార్త:** సంక్షేమ ఫలాలతో పాటు రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ఆపార్టీ సత్యవేడు ఇన్‌ఛార్జ్ డాక్టర్ హెలెన్ కోరారు. గురువారం మండలంలోని పేరడం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి పర్యటించి తెదేపా అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టనున్న సంక్షేమకార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటేశులు, మణి, నరేంద్ర, వినాయగం, పరంధామ నాయుడు, సంతోష్, తులసి, పృద్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ్‌బాబుకు పదవి రావడంపై సంబరాలు



**పుత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పోతుగుంట విజయ్‌బాబు నియామకం పట్ల పార్టీ నాయకులు, ఆయన అనుచరులు గురువారం పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ఎంబి రోడ్డులోని ఆయన కార్యాలయం నుంచి ఊరేగింపుగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. టపాసులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం విజయ్‌బాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ఇ.రవినాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పెమ్మసాని సుమన్‌నాయుడు, పుత్తూరు మండల ఉపాధ్యక్షుడు పరంధామ్, సూపర్‌బజార్ ఛైర్మన్ చంద్రయాదవ్, ఇంకా వంశీ, బాబురాయల్, ప్రకాశ్, మణి, కుమార్‌స్వామిరెడ్డి పాల్గొన్నారు.

## నారాయణలో మహిళా దినోత్సవ వేడుకలు



**పుత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త :** స్థానిక నారాయణ పాఠశాలలో గురువారం ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎజిఎం కిషోర్ మాట్లాడుతూ నేటి ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. ఆర్ఐ కిరణ్, హెచ్‌ఎం తిరునావక్కరుసు మాట్లాడుతూ మహిళలంతా సంపూర్ణ అక్షరాస్యతను సాధించి మహిళా సాధికారత సాధించాలని తెలిపారు. అనంతరం కేక్ కట్ అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో ఇచాప్స్ సమన్వయకర్త ద్రాక్షాయణి, వైస్ ప్రిన్సిపల్ ప్రియ, ఇకిడ్స్ వైస్ ప్రిన్సిపల్ సబిత, డీన్ వెంకటేష్, ఎఒ రాజేష్ పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## మహాశివరాత్రి వేడుకలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**నారాయణవనం, మార్చి 7 ప్రభాతవార్త :** సత్యవేడు నియోజకవర్గంలోని పిచ్చాటూరు మండలం రామగిరిలో ఈనెల 8వ తేది నుంచి జరగనున్న మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొనాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు ఇఒ లత, సిబ్బంది ఆహ్వానం పలికారు. గురువారం ఉదయం స్థానిక హరి పంక్షన్ హాల్ వద్ద ఆమె తన సిబ్బందితో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించారు.

## టిడిపి నాయకుడు మృతికి ఎమ్మెల్యే సంతాపం

**పిచ్చాటూరు, మార్చి 7 ప్రభాతవార్త :** మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు, ఎంఇఓ కార్యాలయంలో సిఆర్పీగా పనిచేస్తున్న ఇషాక్ తండ్రి ఏసురత్నం(72) గురువారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పూలమాల వేసి నివాళి అర్పించారు.

## వృత్తి నైపుణ్యంతో రైతులకు సేవలు అందించాలి

**తిరుపతి క్రీడ, మార్చి 7, ప్రభాతవార్త** వ్యవసాయ శాఖ సిబ్బంది వృత్తి నైపుణ్యంతో రైతులకు సేవలు అందించాలని జిల్లా వ్యవసాయాధికారి ప్రసాదరావు అన్నారు. సెంటర్ ఫర్ అగ్రికల్చర్ అండ్ బయోసైన్స్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ స్వచ్ఛంద సేవ సంస్థ, జిల్లా వ్యవసాయాధికారులు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో, సాగు సలహాలు ఇచ్చేందుకు డిజిటల్ యాప్స్ పై వర్క్ షాపు నిర్వహించారు. కాబి అందిస్తున్న డిజిటల్ సేవలు రైతుల అభివృద్ధికి దోహదపడుతుందని, అధికారులు వీటిని వినియోగించుకుని రైతులకు సేవలు అందించాలని డిఎఒ కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వ్యవసాయ శాఖ డివిజన్, మండల అధికారులు, భూసార పరీక్ష కేంద్రం అధికారులు, వ్యవసాయ జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ భాస్కరయ్య పాల్గొన్నారు.

## చంద్రబాబు ఫోటోకి పాలాభిషేకం



**ఏర్పేడు, మార్చి 7, ప్రభాతవార్త;** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు భారీ నిలువెత్తు పోటోకి ఏర్పేడులోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసి నాయకుల ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ బీసీలకు సంబంధించి జన గణన పాదర్శకంగా చేస్తామని వారు ప్రకటించారన్నారు. అందుకని ఈరోజు ఆయన నిలువెత్తు చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో బిసిరాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి తోపాటు మండల బిసి అధ్యక్షులు మునెయ్య, పార్లమెంట్ బిసి అధ్యక్షులు రాచేటి సుబ్రమణ్యం, మాజీ సర్పంచి బిసి సీనియర్ నాయకులు బాలకృష్ణారెడ్డి, బిసి నాయకులు బొమ్మినేటి రమణయ్య, సుబ్బరామిరెడ్డి,మునీంద్ర యాదవ్, కెవి రమణ,మోహన్‌రెడ్డి, మునీంద్ర,నిరంజన్ తదితర తెదేపా బిసి నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ అసరా 4వ విడత సంబరాలు



**ఏర్పేడు, మార్చి7, ప్రభాతవార్త;** వైయస్సార్ ఆసరా పథకం నాలుగో విడత కార్యక్రమంలో భాగంగా ఏర్పేడు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారం ఆసరా సంబరాలు నిర్వహించి మండలంలోని మహిళలకు రూ.13 కోట్ల 82 లక్షల 52వేల 900 రూపాయలను మహిళల ఖాతాలో జగనన్న జమ చేశారన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని మీ అందరి ఆశీర్వాదాలు జగనన్నకు ఉండాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కోరారు. అలాగే శ్రీకాళహస్తిలో గత పాలకులు ఎన్నికలు అయిపోగానే హైదరాబాద్‌కి, లేదా మరేదో ప్రాంతానికి వెళ్లి ఉండే వారని కానీ నేడు మీ ఇంట్లో మనిషి మీ ఎమ్మెల్యే నేను గెలిచి నప్పటి నుంచి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్, గొర్రెల సంఘం అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, వైస్ ఎంపిపి శ్రీనివాసులు యాదవ్, జనార్ధన్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ జనార్ధన్ యాదవ్, కో ఆప్షన్ మెంబర్ బత్తిశెట్టి, పరమాలపల్లి చంద్రశేఖర్ మాజీ ఛైర్మెన్ నాగార్జున్‌రెడ్డి, మాజీ ఎంపిటీసి మునిరత్నంరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శివయ్య, ఎస్ ఎస్ చంద్ర, సర్పంచి గంగాధర్, కందాటి రాఘవరెడ్డి, మోన్‌రెడ్డి, జయముని, రేవతి, రమణమ్మ, మోహన్‌ప్రియ తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపితోనే రాష్ట్ర ప్రగతి

టిడిపి నాయకురాలు పులివర్తి సుధారెడ్డి



**రామచంద్రాపురం, మార్చి 7 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందని టిడిపి నాయకురాలు పులివర్తి సుధారెడ్డి అన్నారు. గురువారం నెన్నూరు పంచాయతీలో మీ ఇంటి మీ పులివర్తి నాని, బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్ళి చంద్రబాబు మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. త్వరలో జరిగే సాధారణ ఎన్నికలలో పులివర్తి నానిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, నాయకులు చినబాబు, జనార్ధన్ చౌదరి, మధుసూదన్ రెడ్డి, ఉమాపతి నాయుడు, గిరిధర్ రెడ్డి, సాయిప్రసాద్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, జయచంద్ర నాయుడు, రావిళ్ళ గిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రాలు దేవాలయాలు

వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**రామచంద్రాపురం, మార్చి 7 ప్రభాతవార్త:**

ఆధ్యాత్మిక కేంద్రాలు దేవాలయాలని వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. గురువారం పారకాల్వలోని నవశక్తి పీఠం, దేసూరి కండ్రిగలోని శ్రీసిద్దేశ్వర ఆలయం, రావిళ్ళవారిపల్లిలోని మునీశ్వర స్వామి వారి దేవాలయం, రాయలచెరువు కట్ట క్రింద వెలసియున్న శ్రీ భవానీ శంకర ఆలయాలకు మైక్ సెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవశక్తి మహాశక్తి అన్నారు. మానవాళిమనుగడకుదేవాలయాలుఎంతోసహకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, రాజేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎనమలపాళెంలో భానుకు ఘనస్వాగతం

**వడమాలపేట, మార్చి 7 ప్రభాతవార్త:**



బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో వడమాలపేట మండలం ఎనమల పాళెంకు వచ్చిన భానుప్రకాష్‌కు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఎనమల పాళెం, బీసీ కాలనీ, దళితవాడ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి భానుప్రకాష్ ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చినబాబు, ధనంజయులు నాయుడు, లక్ష్మిప్రసన్న, వెంకటయ్య, హేమావతి, రఘు, సుబ్బరామయ్య, వెంకటేష్, రమేష్, రాజేష్, హరి, గురవయ్య, నాగరాజు, మురళి, జనార్ధన్, మహేష్, చక్రపాణి, శివశంకర్, కుమార్, ధనంజయులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**పుత్తూరురూరల్, మార్చి 7 ప్రభాతవార్త:** పుత్తూరు మండలంలోని కేకేసీ హోమియోపతి వైద్యశాల ఆధ్వర్యంలో డాబీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, గోపాలకృష్ణాపురం, పుత్తూరు మండలం, తిరుపతి జిల్లాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల బాలికలకు అనుభవజ్ఞులైన స్త్రీ వ్యాధి నిపుణుల చేత రుతుక్రమ సమస్యలు, జాగ్రత్తలు, లైంగిక విద్య, శారీరక పరిశుభ్రత మీద అవగాహన సదస్సు యోగాసనాలను ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమంలో 500 మంది గురుకుల పాఠశాల బాలికలకు ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత రక్త పరీక్షలు ఉచితంగా హోమియో మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేకేసీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్ కుప్పయ్యశెట్టి, కేకేసీ మోమియోపతి వైద్యకళాశాల ప్రధానోపాధ్యాయులు శరవణన్, కళాశాల వైద్య బృందం కల్యాణి, సాహితి, లక్ష్మి, అనురాధ, సుచిత్ర, గ్రీష్మ, సంగీత, నాయక్, కిషోర్, రాజేశ్వరి, శ్రావ్య, కళాశాల మహిళా వైద్య విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహించడం పట్ల డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, ఉప ప్రధాన ఉపాధ్యాయులు సంధ్యరాణి, స్టాఫ్ నర్సు కమల హర్షం వ్యక్తం చేశారు. కేకేసీ వైద్య బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

## సృష్టికి, సమాజానికి మూలస్థంభం స్త్రీ

ఎంఈఓ లలితకుమారి

**చంద్రగిరి, మార్చి 7 ప్రభాతవార్త:**

సృష్టికి మూలం స్త్రీ అని, సమాజానికి స్త్రీ మూలస్థంభమని ఎంఈఓ శ్రీవరం లలితకుమారి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ లేనిదే సమాజం అభివృద్ధి చెందలేదన్నారు. ఎక్కడ విద్యావంతులైన స్త్రీలు వుంటారో అక్కడి సమాజం గొప్ప అభివృద్ధి సాధించగలదన్నారు. మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్న నేపథ్యంలో ప్రతి మహిళ తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం హెచ్‌ఎం విజయ, టీచర్లు లలిత, రాధిక, ఆధ్వర్యంలో ఎంఈఓను ఘనంగా సన్మానించారు.




## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా

**6వ రోజు 08.03.2024 మహాశివరాత్రి**

5వ తిరునాళ్ళు- నందిసేవ-ఇంద్రవిమానం-చప్పరవాహనసేవ

మాఘ బహుళ త్రయోదశి శుక్రవారం ఉదయం 10.30గం.లకు అభిషేక ఉభయదాతలు: సి.సత్యనారాయణగారు అడ్వకేట్, శ్రీకాళహస్తి, రాత్రి: 9.30గం.లకు నంది-సింహవాహనసేవ

మాఘ బహుళ త్రయోదశి శుక్రవారం రాత్రి 9.30 గంటలకు ఉభయదాతలు: 1. దక్షిణ భారత దేవాంగ సంఘం వారిచే పట్టు వస్త్రాలు సారె సమర్పణ, స్వామి వారికి నంది వాహనం, అమ్మ వారికి సింహ వాహనంపై పెట్టిన తర్వాత తొలిపూజ

2.వెంకగిరి రాజా వారు, వెంకటగిరి, తిరుపతి జిల్లా. 3.కీ.శే. యద్ద నపూడి వెంకటసుబ్రమణ్యశర్మ, శ్రీమతి స్వరాజ్యలక్ష్మి గార్ల జ్ఞాప కార్థం 4.కె.దయానందగుప్త, బజారువీధి, శ్రీకాళహస్తి. 5.టి.యస్. రాముగుప్త,శ్రీమతి సవిత,అరుణ మెడికల్స్, శ్రీకాళహస్తి.

## లింగోద్భవ దర్శనం - ముక్తికి మార్గం

**(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)**



మహాశివరాత్రి అంటే ఎప్పుడూ ఆలయానికి రాని వారు కూడా భక్తితో వచ్చి భోళాశంకరుని దర్శించుకుం టారు. మూగజీవాలకు మోక్షమిచ్చిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో. ఈ దివ్యక్షేత్రంలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలను 13రోజుల పాటు నిర్వహిస్తారు.అయితే ఈ దివ్యక్షేత్రంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో శివరాత్రి పర్వదినాన ఎంతో భక్తి శ్రద్దలతో నంది వాహనంపై కైలాసనాధుని దర్శించు కున్నవారు మరుసటి రోజు వేకువ జామున స్వామి అమ్మవార్ల లింగోద్భవ అభిషేకాలను దర్శించుకుంటే శుభాలు జరగటమే కాకుండా భక్తుని మొరను ఆలకించి వరాలిచ్చే శుభ తరుణమని భక్తుల నమ్మకం. ఈ అభిషేక దర్శనానికి భక్తులే కాకుండా విఐపిలు, వివిఐపిలు కూడా విశేష సంఖ్యలో హాజరౌతారు. మహాశివరాత్రి అంటే శ్రీకాళహస్తిలో లింగో ద్భవ దర్శనానికి ఎంతో విశేషం ఉంది.బ్రహ్మ,విష్ణువుల్లోని 'అహం'ను ముల్లోకాలను ఏలే ముక్కంటీశుడు రూపు మాపి దర్శనమిచ్చిన శుభ ఘడియలే లింగోద్భవ దర్శనమని ప్రతీతి.ఈ సందర్భంగా నిర్వహించే అభిషేకానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. సాధారణంగా అమ్మవారి అభిషేకం ప్రతి ఏటా జరుపుతారు.అమ్మవారి అభిషేకం అనంతరమే స్వామి అభిషేకం కాని స్వామి అభిషేకానికే ప్రాధాన్యత ఇస్తారు. దాంతో గందరగోళంగా మారుతోంది.ఈ నేపధ్యంలో అర్చకులతో చర్చించిన మీదట అమ్మవారి అభిషేకానికి కూడా ఉభయదారులతో పాటు అందరిని అనుమతిస్తారు.గతంలో అభిషేకానికి టిక్కెట్లు ఖరారు చేసి అనుమతించే వారు ఈ విధానాలతో వివాదాలు చోటు చేసుకుంటున్నందువల్ల అందరికి ఉచిత దర్శ భాగ్యం కల్పిస్తున్నారు.

## నేడు నంది సేవ

**శ్రీకాళహస్తి, ప్రభాతవార్త**



శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వాయులింగేశ్వరునికి నంది సేవ నిర్వహించను న్నారు. సాధారణంగా వైష్ణవ క్షేత్రాల్లో గరుడ సేవ, శైవ క్షేత్రాల్లో నంది సేవ ఎంతో ప్రాముఖ్యాన్ని సంతరించుకు న్నాయి. దేవతలనుబాధిస్తున్న త్రిపురాశురుడనే రాక్షసుడిని అందరి సహకారంతో ముక్కంటీశుడు సంహరించిన సందర్భంగా దేవదానవులందరూ నందిపై ఊరేగింపు జరుపుతారు. అదే శివరాత్రి అంటారు.

## ఎంఎల్ఏ చే బంగారు ఆభరణాలు వితరణ

**(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)**



శ్రీకాళహస్తీశ్వరునికి ప్రతి ఏటా స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి ఏదో ఒక రూపంలో స్వామి అమ్మవార్లకు వితరణ ఇవ్వటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో గత ఏడాది ఆకాశ నందికి బంగారు తొడుగును అందించగా ఈ ఏడాది సుమారు రూ.4లక్షల విలువ కల్గిన బంగారు వెండి ఆభరణాలను, అమ్మవారికి బంగారు హారంను ఆలయ ఇఒ ఎస్ వి నాగేశ్వరరావుకు అందించారు. అలాగే ఆలయానికి అనుబం ధంగా ఉన్న అర్ధనారీశ్వరాలయానికి వెండి నాగాభరణాన్ని ఇఒకు అందించారు.ఈ కార్యక్రమాల్లో ఆయనతో పాటు సతీమణి బియ్యపు వాణి, కుమారుడు బియ్యపు ఆకర్షరెడ్డి, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు పాల్గొన్నారు.

## 08.03.2023 శుక్రవారం

## మహాశివరాత్రి నంది-సింహ వాహనసేవ

ఉ.8.30 గం.నుంచి- తెలుగు తరణి మ్యూజిక్ గ్రూప్ చెన్నై వారిచే భక్తిరంజని
ఉ.9.30గం.నుంచి -టి.నిత్యశ్రీ, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
ఉ.10గం.నుంచి-టి.దేవి సుహాసిని, తిరుపతి వారిచే నృత్య ప్రదర్శన
ఉ.10.30గం.నుంచి-యం.ప్రవాసిని, శ్రీకాళహస్తి భగవద్గీత శ్లోక పఠనంలో రాష్ట్ర 2వ ర్యాంకు వారిచే విష్ణు సహస్రనామ పారాయణం
ఉ.11గం.నుంచి-హర్షిత సూర్యకుమార్, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
ఉ.11.30గం నుంచి-రసజ్ఞ, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
మ.12గం.నుంచి- హెచ్.వర్షిణి, చెన్నై వారిచే నృత్య ప్రదర్శన
మ.12.30గం.నుంచి-పి.చంద్రరావ్, సత్యవేడు వారిచే భక్తిరంజని
మ.1గం.నుంచి-జె.జోషితాసాయి, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
మ.1.30గం.నుంచి- ఏ.మనస్విని, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
మ.2గం.నుంచి- మనోజ్ఞ సింగరాజు, హైదరాబాదు వారిచే నృత్య ప్రదర్శన
మ.2.30గం.నుంచి- టి.శ్రావణి, బెంగుళూరు వారిచే నృత్య ప్రదర్శన
మ.3గం.నుంచి- పసుపులేటి శశికళ బృందం శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
మ.3.30గం.టీమ్ సిగ్నేచర్, జోయ డ్యాన్స్ స్టూడియో, బెంగుళూరు వారిచే నృత్య ప్రదరర్శన
సా.4గం.నుంచి- ఎల్.ధనుష్క, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
సా.4.30గం.నుంచి-టి.వరుణ్, హైదరాబాదు వారిచే కంస క్రిష్ణ సంవాద నృత్యరూపకం
సా.5.30గం.నుంచి- యం.యస్.ఆషా, శ్రీకాళహస్తి వారిచే నృత్య ప్రదర్శన
సా.6.30గం.శ్రీలక్ష్మి కూచిపూడి నృత్య కళాకేంద్రం, తెనాలి, ఎ.వెంకటలక్ష్మిచే నృత్య ప్రదర్శన
రా.7.30గం.నుంచి- ప్రముఖ సినీ నిర్మాత శ్రీ టి.జి.విశ్వప్రసాద్, హైదరాబాదు మరియు శ్రీ శశిధర్ కెపిఆర్ హార్డ్వేర్ శ్రీకాళహస్తి వారి సౌజన్యంతో సినీ గాయకులచే భక్తి సంగీత విభావరి
రా.9.30గం.నుంచి- పేరిణి సందీప్, రంగారెడ్డి జిల్లా వారిచే పేరిణి నాట్య ప్రదర్శన
రా.10.30గం.శ్రీ నాట్య కావ్యాంజలి అకాడమీ, శ్రీకాళహస్తి యస్.కావ్య వారిచే బృంద నృత్యం
రా.11.30గం.నుంచి- వేదాంతం కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ, విజయవాడ వారిచే నృత్య ప్రదర్శన
రా.12.30గం.యస్.లక్ష్మయ్య, శ్రీబాలాజీనాట్యమండలి వారిచే శ్రీరామాంజనేయ యుద్ధం నాటకం
రా.1.30గం.నుంచి శ్రీ సత్యసాయి నాట్యమండలి, నెల్లూరు, సి.హెచ్.మస్తానయ్య వారిచే శ్రీకృష్ణార్జున యుద్ధం నాటకం, ప్రత్యేక నాటకం పెద్దకన్నలిలో జి.బలరామిరెడ్డి వారిచే శ్రీ రామాంజనేయ యుద్ధం నాటకం

## వైసిపి హయంలోనే ముస్లీం మైనార్టిల అభివృద్ధి : ఎమ్మెల్సీ



గూడూరు, మార్చి 7 ప్రభాతవార్త:వైసిపి హయంలోనే ముస్లీం మైనార్టిల అభివృద్ధి అని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పేర్కొన్నారు. గురు వారం గూడూరు పట్టణంలోని సనత్ నగర్‌లోని ఎమ్మెల్సీ మురళి నివాసం వద్ద గూడూరు పట్టణ, గూడూరు రూరల్‌కి స్పందించి ముస్లీం మైనారిటీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ ముస్లింలు అన్ని రంగాల్లో వృత్తి పరంగా రాణించడం జరుగుతుందన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు చేసిన సేవలు రెండెంతలు అభివృద్ధి చేసే విధంగా ముస్లింలకు సేవ చేసినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. అనంతరం 100 మంది ముస్లిం మైనారిటీ యువత వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడం జరిగింద న్నారు. ఈ కార్యక్ర మంలో మగ్దూమ్ మోహిద్దీన్, మోబిన్ బాషా, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పోనకా దేవసేనమ్మ, వైసిపి సీనియర్ నేత లు ఎల్లసిరి గోపాల్ రెడ్డి మల్లు విజయకుమార్ రెడ్డి, బత్తిన విజయకుమార్, చేవూరు విజయ మోహన్ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, మొహిద్దిన్ నాసిన నాగులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను అందించిన ఉపముఖ్యమంత్రి

**(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)**



శ్రీకాళహస్తీశ్వరాలలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వం తరఫున గురువారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి దంపతులు,కుటుంబసభ్యులు పట్టువస్త్రాలను అందించారు. మంత్రి దంపతులు రాగా వారికి జ్ఞాన ప్రసూనాంబ సదన్ నుంచి ఊరేగింపుగా తెచ్చి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులు,అర్చకులు, ధర్మకర్తల మండలి, అధికారులకు అందించారు.ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, అకర్షరెడ్డిలు పాల్గొన్నారు.పట్టు వస్త్రాలను ఊరేగింపుగా వచ్చి అలంకార మండపంలో అందించారు. ఇక్కడ ఆలయ అర్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్,రాజేష్,సూరి గురుకుల్స్ స్వామి అమ్మవార్లకు అందించారు. తరువాత వారు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి స్వామి అమ్మవార్ల ప్రసాదాలను అందించారు.ఏర్పాట్లను ఆలయ ఇఒ యస్ వి .నాగేశ్వరరావు, డెప్యూటీ ఇఒ ఏకాంబర్ కృష్ణారెడ్డి ఎసి మల్లికార్జున్ ప్రసాద్,ఎఇఒ సతీష్‌మాలిక్, ఆలయ ప్రోటోకాల్ ఇన్‌చార్జి నాగభూషణం యాదవ్, హరియాదవ్,సుదర్శనం నాయుడు పర్యవేక్షించారు. మంత్రి రాకతో ఆలయంలో ఆ పార్టీ కార్యకర్తలు నిండిపోయారు.

## మైనార్టీలకు ఎల్లపుడూ అండగా ఉంటాం : మంత్రి పెద్దిరెడ్డి



పుంగనూరు,మార్చి 7 ప్రభాతవార్త : రాష్ట్రప్రభుత్వం మైనార్టీలకు ఎపుడూ అండగా ఉంటుందని, మైనా ర్టీలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందు బాటులోనికి తీసుకువచ్చేందుకు కృషిచేస్తామని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురు వారం మంత్రివర్యులు పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈసందర్భంగా పట్టణం నుంచి వందమంది వరకు మైనార్టీ యువ కులు ఆయన అధ్వర్యంలో పార్టీలో -చేరారు. వీరంద రికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి,వారిని అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్రజాన పదకళల అకాడమీ చైర్మన్ కొండవీటి,మున్సిపల్ చైర్మన్ అలీంబాషా, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ అమ్ము తదితరులు పాల్గొన్నారు.

## మఠం ఇండ్ల నిర్వాసితులు కోసం అఖిలపక్ష కమిటీ ఏర్పాటు

**-అఖిలపక్షం కన్వీనర్‌గా ఆర్‌పిఐ అధ్యక్షుడు అంజయ్య**

**-బాధితులకు న్యాయం జరిగేవరకు పోరాటం -టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**



తిరుపతిరూరల్, మార్చి 7 ప్రభాతవార్త: తుమ్మలగుంటలోని హథీరాంజీ మఠం భూములలో ఇళ్లు కోల్పోయిన బాధితుల కోసం అఖిలపక్షం కమిటీని ఏర్పాటు చేసినట్లు చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తెలిపారు. గురువారం తుమ్మలగుంటలోని మఠం భూమిలో ఇళ్లు తొలగించబడిన బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్, సిపిఐ, ఆర్‌పిఐ నాయకులతో కలిపి అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పులివర్తి నాని మాట్లాడుతూ మఠం భూములలో పేదలు నిర్మించుకున్న 40 ఇండ్లను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా బుధవారం తెల్లవారుఝామున తొలగించారని ఆవేదన వ్యక్తం చేసారు. మఠం భూములలో అక్రమ నిర్మాణాలు నెలమట్టం చేయాలనే నేపంతో తనను హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు.ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ పేరిట 32 ఎకరాల మఠం భూమి రిజిస్ట్రర్ కాబడి ఉన్నా, మఠం అధికారులు ఎమి చేస్తున్నారని ప్రశ్నించారు. రోడ్డు మార్గం కోసం పేదలు ఇళ్లు కూల్చివేయడం దారుణం అన్నారు. తుమ్మలగుంట పేదలకు జరిగిన అన్యాయాన్ని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని స్పష్టం చేసారు. మఠం భూములలో ఇళ్లు కోల్పోయిన బాధితుల కోసం అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అఖిలపక్ష కమిటీ కన్వీనర్‌గా ఆర్‌పిఐ అధ్యక్షుడు అంజయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి ఇన్‌చార్జి మెడసాని పురుషోత్తం నాయుడు, జనసేన నాయకులు దేవర మనోహార్, సిపిఐ నాయకులు మురళి, పెంచలయ్య, సిపిఎం నాయకులు విశ్వనాధం, టిడిపి నాయకులు ఈశ్వరరెడ్డి, బిరుదాల భాస్కర్‌రెడ్డి, దోడ్ల కరుణాకర్‌రెడ్డి, వేమూరు మధు తదితరులు పాల్గొన్నారు.

## అధికార నందివాహనంపై మొగిలీశ్వరుడు



బంగారుపాళ్యం, మార్చి 7 ప్రభాతవార్త: మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం అధికార నంది వాహనంపై మొగిలీశ్వరుడు భక్తులకు దర్శనమి చ్చారు. ఉదయం స్వామి, అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహించారు. వివిధ పుష్పాలతో అలంకరించిన నంది వాహనంపై ఉత్సవ మూర్తులను వుంచి ఆలయ పురవీధుల్లో ఊరేగిం చారు. ఈ ఉత్సవానికి ఉభయదారులుగా గాండ్లపల్లికి చెందిన సాంబశివనాయని కుటుంబీకులు వ్యవహ రించారు. ఇందులో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంబి విజయ్‌కుమార్, ఇఒ మునిరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే బుధవారం రాత్రి హంసవాహనంపై మొగిలీశ్వరుడు ఊరేగాడు. ఈ వాహన సేవకు కరణీకర్ సంఘం ఉభయదారులుగా వ్యవహరించారు.

## ఘనంగా గిరిజా కళ్యాణం.. రథోత్సవం



కుప్పం, మార్చి 7 ప్రభాతవార్త : గుడుపల్లె మండలం మల్లప్ప కొండపై వెలసిన శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయంలో గురువారం గిరిజా కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేదబ్రహ్మశ్రీ బాలసుబ్రమణ్య శాస్త్రి అధ్వర్యంలో వేదపండితులు స్వామి, అమ్మవార్లను విశేషంగా అలరించారు. అనంతరం కళ్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి,అమ్మవార్ల రథోత్సవ కార్యక్రమంను ఘన ంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గవర్నర్‌కి స్వాగతం పలికిన కమిషనర్ అధితి సింగ్



తిరుపతి కార్పొరేషన్, మార్చి 7 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని రేణిగుంట విమానాశ్రయంలో నగర పాలక సంస్థ కమిషనర్ అధితి సింగ్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

## అశ్వవాహనంపై శ్రీనివాసుడు విహారం

**అంగరంగ వైభవంగా కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు**



చంద్రగిరి, మార్చి 7 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో శ్రీనివా సుడు గురువారం రాత్రి అశ్వవాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన ప్రధాన అర్చకుడు బాలాజీ రంగాచార్యులు వాహన విశిష్టతను వివరించారు. అశ్వవాహనంపై ఊరేగుతున్న స్వామి వారిని దర్శించుకున్న వారికి ఆత్మశుద్ధి కలుగుతుందని అన్నారు.

## మంత్రి చొరవతో గ్రామాలకు ఆర్టీసి సర్వీసులు : జయరామిరెడ్డి

పుంగనూరు,మార్చి 7 ప్రభాతవార్త : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో పుంగనూరు నియోజక వర్గం నలుమూలలా ఆర్టీసి సర్వీసులను పెంచుతున్నట్లు ఆర్టీసి మజ్దూర్‌యూనియన్ అధ్యక్షుడు ఎన్.జయరామిరెడ్డి అన్నారు.గురువారం డిపో మేనేజర్ సుధాకరయ్య అధ్వర్యంలో నిర్వహించిన ప్రయాణీకులకు బహుమతుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పుంగనూరు ప్రజలు సరైన ఆర్టీసి రవాణాసదుపాయాల్లేక యాభైఏండ్లపాటూ నానాఅవస్థలు పడ్డారన్నారు. అయితే,మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో డిపోఏర్పడడమే కాకుండా ప్రతి మార్గంలోనూ బస్సులు అందుబాటు లోనికి వచ్చాయన్నారు. మేనేజర్ సుధాకరయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో పుంగనూరు నుంచి ముళబాగిల్,మేటిమంద,రాయచోటి,కలికిరి,దొడ్డిపల్లి,తిరుపతి మార్గాలలో ప్రయాణించిన ఇద్దరివంతున లక్కీడిప్ ద్వారా ఎంపిచేసి బహుమతులు పంచుతున్నట్లు వెల్లడించారు.ప్రయాణీకులను ప్రోత్సహించ డానికి ఈకార్యక్రమాలు చేపడుతున్నామని, ఆర్టీసి బస్సులలో ప్రయాణమే సురక్షితమన్నారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి కరీముల్లా,సిబ్బంది పాల్గొన్నారు.

## సారంగపాణి కీర్తనలు

**మరో రెండు సిడిలు త్వరలోనే విడుదల**



తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి: వేణుగోపాల స్వామిపై ప్రముఖ వాగ్గేయకారుడు సారంగపాణి అద్భుతమైన కీర్తనలు రచించి స్వరపరిచారని, మరుగున పడిన వాటిని జనబాహుళ్యంలోకి తీసుకెళ్ళేందుకు కృషి చేస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. చిత్తూరుజిల్లా కార్వేటినగరం ప్రాంతంలో నివసించిన 17వ శతాబ్దానికి చెందిన కవి, కర్నాటక సంగీత స్వరకర్త సారంగపాణి పేరున నూతన ప్రాజెక్టును ప్రారంభించడం శుభపరిణామమన్నారు. గురువారం సాయంత్రం తిరుపతి శ్వేత భవనంలో ప్రముఖ సినీసంగీత కళాకారిణి, పద్మభూషణ్ డాక్టర్ పి.సుశీలతో కలసి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి సారంగపాణి ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్వేత, తరిగొండ వెంగమాంబ ప్రాజెక్టు సంచాలకులు భూమన సుబ్రమణ్యంరెడ్డి, ఎస్వీబిసి ఛైర్మన్ సాయికృష్ణయాచేంద్ర,పలువురు సంగీత అభిమానులు పాల్గొన్నారు,

## నిర్లక్ష్యం వహించకుండా పక్కాగా ఎన్నికల విధులు

**- జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు**



చిత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త: ఎన్నికల ప్రక్రియ ప్రధానమైనది కావడంతో ఓటర్ల జాబితాకు సంబంధించిన పనులు ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పక్కాగా విధులు నిర్వర్తించాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ఆదేశించారు. ఓటర్ల పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి కలెక్టరేట్ నుండి గురువారం జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ఆర్ఓలు, ఏఇఆర్ఓలు, మున్సిపల్ కమీషనర్లు, బిఎల్ఓలు ఇతర ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జెసి మాట్లాడుతూ పలు మండలాల్లో ఫారం-6, ఫారం-8లకు సంబంధించి పలు దరఖాస్తులు పెండింగ్‌లో వున్నాయని వాటిని సత్వరం పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, ఇవిఎంల నోడల్ అధికారిణి భవానీ, ఎస్‌డిసి లక్ష్మీప్రసన్న తదితరులు చిత్తూరు నుండి పాల్గొన్నారు.

## నా బిడ్డ కృపాలక్ష్మీని ఆశీర్వదించండి : డిప్యూటీ సీఎం

వెదురుకుప్పం, మార్చి 7 ప్రభాతవార్త : మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలకు నిర్మాణించిన భవనాలను డిప్యూటీ సీఎం నారాయణస్వామి ప్రారంభించి, గంగాధర నెల్లూరు నియోజవర్గం వైసీపీ అభ్యర్థిగా నా బిడ్డ కృపాలక్ష్మీ పోటీ చేస్తుందని ఆశ్వీరదించాలని కోరారు. మండలంలోని పెరుమాళ్ళపల్లె పంచాయితీ పరిధిలో నిర్మించిన నూతన సచివాలయ భవనం, రైతు బరోసా కేంద్రం, హెల్త్ సెంటర్‌లతో పాటు తిరుమలయ్యపల్లె 2 పరిధిలోగల దేవరగుడిపల్లెలో నిర్మించిన సచివాలయ భవన కార్యాలయాలను బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నీతి నిజాయితీలకు మారుపేరుగా ప్రజా సేవే లక్ష్యంగా పనిచేయడం జరిగిందని, అదే బాటలో కృపాలక్ష్మీ పనిచేస్తుందని మీ బిడ్డగా ఆధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర నెల్లూరు వైసీపీ అభ్యర్థి కృపాలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి, జడ్పీటిసి సభ్యులు చలంపాళ్యం సుకుమూర్, ఎంపీపీ నాగనాణి, సర్పంచులు బండి ఆనంద రెడ్డి. అన్బూరాశి, నక్క బాబు,గోవింద్, ఎంపిటిసి తోకల మురళి, రెడ్డి. నాయకులు పరందామ రెడ్డి. భాస్కర్ రెడ్డి, బట్టే సుబ్రమణ్యం, రోసు రెడ్డి, హేమసుందర్ రెడ్డి, షణ్ముగం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిసి డిక్లరేషన్‌తో సిఎం జగన్ వెన్నులో వణుకు

**- మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



శాంతిపురం, మార్చి 7 ప్రభాతవార్త :తెదేపా అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించిన బిసి డిక్లరేషన్‌తో సిఎం జగన్‌రెడ్డి వెన్నులో వణుకుపుట్టిందని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు.గతంలో సిఎం జగన్ బిసిలను ఓట్లేయించుకునేందుకు వాడుకున్నారు. వైకాపా అధికారంలో వచ్చాక బిసిలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలకు తెగబడ్డారన్నారు. 300 మంది బిసిలు హత్యలకు గురికాగా 25వేల మందిపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను 24శాతంకు తగ్గించిన ఘనత సిఎం జగనదేనన్నారు. 56 కార్పొరేషన్లు పెట్టినా బిసిలకు రూపాయి ఖర్చు చేయలేదన్నారు. బిసి భవనాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు నిలిపేశారన్నారు.చంద్రబాబు హయాంలో బిసిలకు కల్పి ంచిన పథకాలు రద్దు చేశారన్నారు. బిసిల అభ్యున్నతికే బిసి డిక్లరేషన్ ప్రకటించడం జరిగిందన్నారు. అధికారంలో రాగానే బిసిలకు స్థానిక కోటాలో రిజర్వేషన్లకు 34శాతంకు పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. అలాగే సబ్‌ప్లాన్ నిధులు సైతం బిసిల అభ్యున్నతికే ఖర్చు చేస్తామన్నారు. బిసిలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మెరుగైన స్థానంలో ఉండాలనేదే తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు.



మెగా సీడ్స్ రూ.30వేల విలువ కల్గిన 15వేల బిస్కెట్ పాకెట్లను మాజీ చైర్మెన్ శ్రీనివాసులు ద్వారా అందించారు.








## చారిత్రాత్మక జ్ఞాపకాలను కాపాడుకోవాలి : టిటిడి ఛైర్మన్

తిరుపతి కార్పొరేషన్, మార్చి 7 ప్రభాతవార్త : చారిత్రాత్మక జ్ఞాపకాలను కాపాడుకోవాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పేర్కొనారు. గురువారం తిరుపతి చెన్నారెడ్డి కాలనీలో ఆధునికరించిన కృష్ణమనాయుడి కుంటను టిటిడి ఛైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిధిగా, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, తిరుపతి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ చేతులు మీదుగా గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లా డుతూ 14వ శతాబ్ధంలో తిరుమలకు వెళ్లే శ్రీవారి భక్తులకు ఈ నీటికుంట ఉపయోగంలో ఉండేదని, భక్తులు ఇక్కడ సేద తీరే వారని, అటు తరువాత గాలిగోపురం వద్ద, కాలిబాటలోని లక్ష్మీ నరసింహ ఆలయం వద్ద మరో కుంట వుండేదని, అటువంటి చారిత్రాత్మక కుంట జ్ఞాపకాలను పరిరక్షించుకోవాలనే ఉద్దేశ్యంతో చెన్నారెడ్డి కాలనీలోని పాడుపడిపోయి, శిథిలావస్థకు చేరుకున్న కృష్ణమనాయుడికుంటను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో ఒక కోటి యాభై లక్షల వ్యయంతో ఆధునికరించి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ



కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుణీత, ఇతర కార్పొరేటర్లు తిరు పతి మునిరామిరెడ్డి, వరికుంట నారాయణ, మున్సిపల్ ఇంజనీర్ వెంకటరామిరెడ్డి, డిఈ విజయ కుమార్ రెడ్డి, నాయకులు బొగ్గుల వెంకటేష్, పెరుగుబాబు యా దవ్, శ్యామల, అరుణ్ కుమార్, వెంకటేష్ రాయల్, కంకణాల రమేష్, తలారి రాజేంద్ర, తాళ్ళూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


